గురువారం 04 జులై 2024

మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 96 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad


## విభజన చట్టంలో విలీన మండలాలు లేవు



2లో..

# మణిపూర్ అల్లర్ల బాధ్యులపై కఠిన చర్యలు

- నల్లధనం,అవినీతిపైఉక్కుపాదం
- కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛ
- అవినీతిపరులు చట్టం నుంచి తప్పించుకోలేరు
- మరింత కఠినంగా వ్యవహరిస్తాం
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ప్రధాని మోడీ
- ప్రధాని ప్రసంగం మధ్యలో విపక్షాల నినాదాలు.. వాకౌట్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
దేశాన్ని పట్టి పీడిస్తున్న నల్లధనం, అవినీతి భూతాన్ని నాశనం చేసేందుకు మరింత కఠినంగా వ్యవహరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో ప్రకటించారు. అందుకోసం తమ సర్కార్ కేంద్ర దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా వీటి నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరని హెచ్చరించారు. తమపై మోదీ సర్కార్ ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ప్రతిపక్షాలు కొంతకాలంగా తీవ్ర ఆరోపించడంపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. దర్యాప్తు సంస్థలు నిజాయితీగా పని చేస్తాయి. ఏ అవినీతిపరుడు చట్టం నుంచి తప్పించుకోలేడు. ఇది మోదీ గ్యారంటీ. అవినీతి, నల్లధనంపై నిలువరించేందుకు కఠినచర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఈ సందర్భంగా దేశ ప్రజలకు తెలియజేస్తున్నా. వాటి చర్యల్లో మా సర్కార్‌కు ఎలాంటి పాత్ర లేదు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ మద్యం కుంభకోణాన్ని ప్రస్తావించిన మోదీ.. ఆమ్ ఆద్మీ పార్టీతో సహా కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 'ఆప్ అవినీతికి పాల్పడింది. మద్యం కుంభకోణానికి తెర తీసింది. పలు కుంభకోణాలతో పాటు మరెన్నో దుశ్చర్యలకు పాల్పడింది. ఆప్ చర్యలపై కాంగ్రెస్ కూడా ఫిర్యాదు చేసింది. కానీ, ఇప్పుడు ఆప్‌పై చర్యలు తీసుకుంటే మోదీపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి అని ప్రతిపక్షాల తీరును దుయ్యబట్టారు.నాడు ఆప్ కుంభకోణాలకు సంబంధించిన సాక్ష్యాలను కాంగ్రెస్ మీడియా ముందు పెట్టిందని గుర్తు చేశారు. 'ప్రస్తుతం ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి. ఆప్‌పై గతంలో హస్తం పార్టీ చెప్పినవి సత్యాలా లేక అసత్యాలా?దీనిపై కాంగ్రెస్ వివరణ ఇవ్వాలి అని ప్రధాని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనే ఎన్డీఏ లక్ష్యమని.. ఎన్నికల్లో గెలుపోట ములు తమకు ముఖ్యం కాదని పేర్కొన్నారు. గత ఏడాది మేలో మణిపూర్ లో చెలరేగిన హింసాకాండ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మణిపూర్ అల్లర్లపై ప్రధాని వివరణ ఇవ్వాలని మంగళవారం లోక్ సభలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. బీజేపీ మణిపూర్ లో హింసను ప్రోత్సహిస్తున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీనిపై మోదీ బుధవారం రాజ్యసభలో మాట్లాడారు. మణిపూర్ లో శాంతి నెలకొల్పడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. 11వేలకు పైగా ఎఫ్ ఐఆర్ హింసకు కారణమైన వారిపై నమోదు చేశామని, అందులో 500 మందిని అరెస్ట్ కూడా చేశామని ఆయన తెలిపారు. మణిపూర్ సమస్యను రాజకీయం చేయడం మానేయండని ప్రధాని విపక్షాలపై మండిపడ్డారు. చాలా ప్రాంతాల్లో ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని మోదీ అన్నారు. హింసాత్మక సంఘటనలు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. 2023 మేలో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయిటీస్, కొండజాతి అయిన కుకీ వర్గాల మధ్య వర్గపోరు నడిచింది. దాదాపు ఇప్పటికీ వరకు ఆ అల్లర్లలో 200 మందికి పైగా చనిపోయారు. తాజాగా జూన్ లో కూడా మళ్లీ అక్కడ తెగలు ఘర్షణలకు దిగారు. అబాద్దాలు చెప్పే వారికి నిజాన్ని వినే శక్తి లేదన్నారు ప్రధాని మోదీ. తమ ప్రభుత్వం పదేండ్ల పాలన పూర్తి చేసుకుందని, ఇంకా ఇరవై ఏండ్లు మిగిలే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజ్యాంగాన్ని తాము గౌరవిస్తామని, రాజ్యాంగం వల్లే తాను ప్రధాన మంత్రిని అయ్యానని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వానికి రాజ్యాంగమే రక్ష అని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని మోదీ చెప్పారు.

మిగతా 2లో..

# కేబినెట్ విస్తరణకు బ్రేక్

- ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నిర్ణయం
- వారం రోజుల్లో మరోసారి చర్చించే అవకాశం
- ఈ విషయమై సీఎం రేవంత్ పార్టీ అధిష్టానంతో మంతనాలు
-పీసీసీ అధ్యక్షుడి నియామకం మరికొంత ఆలస్యం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడి నియామకంతో పాటు మంత్రి వర్గ విస్తరణ కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోడంతో పిసిసి చీఫ్ ఎంపిక ప్రక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై వారం రోజుల్లో మరోసారి చర్చించాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేతల పరస్పర అంగీకారం అనంతరం పీసీసీ అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పీసీసీ పదవి కోసం ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు

మిగతా 2లో..

## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**మనీష్ సిసోడియాకు కూడా అదే వర్తింపు**

**25 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు**



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో జులై 25వ తేదీ వరకు కవిత, మనీష్ సిసోడియా కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడించింది. ఈడీ కేసులో బుధవారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జ్యూడిషిల్ కస్టడీ ముగిసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవిత, మనీష్ సిసోడియాను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. తదుపరి విచారణ జూలై 25వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా గత మూడు నెలల నుంచి కవిత తీహార్ జైల్లో ఉంటున్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు రెండు రోజుల క్రితం తిరస్కరించిన సంగతి తెలిసిందే. సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో ఊరట ఇవ్వాలని, బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను న్యాయస్థానం తిరస్కరించింది. సీబీఐ, ఈడీ వాదనలతో న్యాయ స్థానం ఏకీభవిస్తూ బెయిల్‌ను ఇవ్వలేమని చెప్పింది. హైకోర్టు బెయిల్ తిరస్కరించిన నేపథ్యంలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నది.ఢిల్లీ మద్యం విధానం

మిగతా 2లో..

## వందే భారత్‌లో వర్షపు నీరు లీకేజీ



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన సెమీహైస్పీడ్ వందే భారత్‌లోని సౌకర్యాలపై తరచూ ఫిర్యాదు వస్తున్నాయి. టిక్కెట్ ధర ఎక్కువైనా ప్రయాణంలో సౌకర్యాల దృష్ట్యా చాలామంది ఈ ప్రీమియం రైలునే ఎంచుకుంటున్నా.. కొన్ని సందర్భాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షం కారణంగా వందేభారత్ పైకప్పు నుంచి లోనికి నీరు చేరింది. దిల్లీ నుంచి వారణాసికి బయలుదేరిన రైలులో ఈ ఘటన చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల వారణాసికి బయలుదేరిన వందేభారత్‌లో వర్షం కారణంగా పైకప్పు నుంచి నీరు లోనికి చేరింది. సీట్లన్నీ తడిచిపోవడంతో ప్రయాణికులు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఏకధాటిగా నీరు పైనుంచి రావడంతో ప్రయాణానికి తీవ్ర అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ప్రయాణికుడు రైల్వే సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ పోస్టు కాస్త వైరల్‌గా మారడంతో నెటిజన్లు తీవ్రంగా

మిగతా 2లో..

## సొంతగూటికి కేకే


**– కండువా కప్పి ఆహ్వానించిన ఖర్గే**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి ఇదివరకే గుడ్‌బై చెప్పిన రాజ్యసభ ఎంపీ కే కేశవరావు బుధవారం హస్తం పార్టీలో చేరారు. ఢిల్లీలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో

మిగతా 2లో..



## ప్రజా నాడి




## బాబా అనుచరుల వల్లే హథ్రస్ ఘటన

**- ప్రాథమిక దర్యాప్తులో ధృవీకరించిన పోలీసులు**



- ఎటూ తేల్చని అధికారులు, పోలీసులు
- కేసు నమోదు చేసినా బాబా పేరు లేదు
- 121కి చేరిన మృతుల సంఖ్య
- కనిపించకుండా పోయిన భోలే బాబా
- ఆయన ఆశ్రమం, కుటీరంపై పోలీసుల దాడులు

హాథ్రస (ప్రజా మంటలు):
ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ తొక్కిసలాటలో 121 మంది ప్రాణాలు కోల్పోవడం యావత్ దేశాన్ని తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటన జరిగిన ఒక రోజు అనంతరం భోలే బాబా స్పందించాడు.తాను ఆ వేదిక నుంచి వెళ్లిపోయిన చాలా సమయం తర్వాతే ఆ తొక్కిసలాట చోటుచేసుకుందన్నాడు. అంతేకాకుండా ఈ దుర్ఘటన వెనక అసాంఘిక శక్తులు ఉన్నాయని ఆరోపిస్తూ ఓ ప్రకటన విడుదల చేశాడు."ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా' అని పేర్కొంటూ నారాయణ్ సాకార్ హరి (భోలే బాబా) పేర్కొన్నారు. తాను వేదిక నుంచి వెళ్లిపోయిన చాలా సమయం తర్వాత ఈ ఘటన జరిగిందని భోలే బాబా చెబుతున్నప్పటికీ.. భక్తులను అతడి సెక్యూరిటీ సిబ్బంది తోసివేయడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ప్రమాదం జరిగిన సమయంలో బాబా వేదిక వద్దే ఉన్నట్లు పేర్కొంది."దాదాపు రెండున్నర లక్షల మంది

మిగతా 2లో..

## త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి

- భారాసను తిరిగి గెలిపించాలన్న కోరుకుంటున్న తెలంగాణ
- పలు జిల్లాల నేతల సమావేశంలో కేసీఆర్

గజ్వేల్ (ప్రజా మంటలు):
భారాస విజయ ప్రస్థానంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసినట్లైందని మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లా నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. భారాసను తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటోందని చెప్పారు.
కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, ఆ విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణ కూడగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారంతో మాత్రమే రావాలని సూచించారు. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు చెబుతానని, చెప్పిన వాళ్లు మాత్రమే వస్తే

మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి

# సొంతగూటికి కేకే

మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కేశవరావుని ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షీ, , పార్టీ సీనియర్ కేసీ వేణుగోపాల్, మధు యాష్కీ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ ఫోన్ చేశారని, పార్టీలోకి రావాలని కోరారని కే.కేశవ రావు తెలిపారు. ప్రియాంక గాంధీ కోరడంతో పార్టీలోకి వచ్చేందుకు సరేనని చెప్పినట్టు కేకే పేర్కొన్నారు. కాగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరాలని ఈ ఏడాది మార్చి నెలలోనే నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కూడా అయ్యారు. ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి పార్టీని వీడుతున్నట్టు కేకే చెప్పారు.. ఈ సందర్భంగా కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. 'మీ కుటుంబానికి పార్టీ ఏం తక్కువ చేసింది' అని కేసీఆర్ అడిగినట్టు కథనాలు వెలువడ్డాయి. కేసీఆర్‌తో భేటీ అనంతరం బీఆర్ఎస్‌ను వీడుతున్నట్టు కే కేశవ రావు ప్రకటించిన విషయం తెలిసిందే. చనిపోయే వరకూ కాంగ్రెస్ లోనే ఉంటాను. కాంగ్రెస్ తనకు సొంత ఇల్లులాంటిదని, తీర్థయాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరుతారు. నేను కూడా నా సొంత ఇల్లు కాంగ్రెస్‌లో చేరుతున్నాను. 53 ఏళ్లు కాంగ్రెస్‌లో పని చేశాను. బీఆర్ఎస్‌లో నేను పని చేసింది కేవలం పదేళ్లే' అని అప్పట్లో కేకే అన్నారు. కాగా కేకే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందే ఆయన కుమార్తె విజయలక్ష్మి కూడా హస్తం పార్టీలో చేరారు. ఆయన కేకే కొడుకు మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని చెప్పారు.

## క్యాబినెట్ విస్తరణకు బ్రేక్

తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడి నియామకం తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే సిఎం రేవంత్ ఢిల్లీ చేరుకుని ఈ విషయంలో చర్చించారు. అయితే ఏకాభిప్రాయం తరవాతనే చర్చించాలన్న ఆలోచనతో వాయిదా వేసినట్లు సమాచారం.

## మణిపూర్ అల్లర్ల బాధ్యులపై కఠిన చర్యలు

తమపై విపక్షాలు ఎంత విష ప్రచారం చేసినా ప్రజలు నమ్మ లేదని, తమకే పట్టం కట్టారని అన్నారు. ప్రజాతీర్పును కొందరు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఎంత చెప్పినా విపక్షం వినకపోవడం బాధాకరమని పీఎం అన్నారు. అరవై ఏండ్ల తర్వాత వరుసగా ఒక పార్టీ మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోబోతున్నదని చెప్పారు. ఇదిలావుంటే రాజ్యసభలో విపక్షాల తీరుపై ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ మాట్లాడుతుండగా రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు నీట్, మణిపూర్ అంశాలపై చర్చకు పట్టుబట్టారు. ప్రధాని అబద్దాలు చెబుతున్నారని నినాదాలు చేయడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అనంతరం ప్రధాని ప్రసంగాన్ని విపక్ష ఎంపీలు బహి ష్కరిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. దీంతో విపక్షాల తీరును ఛైర్మన్ ధన్కడ్ తప్పు పట్టారు. ఇది అత్యంత బాధకారమైన అమర్యాదకరమైన రోజన్నారు. ప్రతిపక్షాలతో చర్చలు జరిపి.. విజ్ఞప్తి చేసినా వినలేదన్నారు. వాళ్లు సభను కాదు.. మర్యాదను వదిలేశారంటూ వ్యాఖ్యలు చేశారు. విపక్షాలు రాజ్యాంగాన్ని అవమానించాయన్నారు. తనకు కాదు, వాళ్లు దేశ ప్రజలకు వెన్ను చూపారని... రాజ్యాంగానికి ఇంతకంటే ఘోర అవమానం ఉండదన్నారు. విపక్షం ఆత్మవిమర్శ చేసుకుంటుందని భావిస్తున్నానని ధన్కడ్ అన్నారు. ఈ క్రమంలో రాజ్యసభ నుండి బుధవారం ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ప్రస్తుత సమస్యలపై చర్చ జరపాలన్న ప్రతిపక్షాల నినాదాలను పట్టించుకోకుండా రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ మాజీ చీఫ్, రాజ్యసభ ఎంపి సోనియాగాంధీపై ప్రధాని విమర్శలు గుప్పించారు. ఈ వ్యక్తులు ఆటోపైలెట్, రిమోట్ పైలెట్‌లతో ప్రభుత్వాన్ని నడపడానికి అలవాటు పడ్డారు. వారికి పనిమీద నమ్మకం లేదు. వేచి చూడటమే వారికి తెలుసు అంటూ గత మన్‌మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాయి. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ వారిస్తున్నప్పటికీ.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పలువురు ప్రతిపక్ష ఎంపిలు వాకౌట్ చేశాయి. ప్రతిపపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. విపక్షనేతను మాట్లాడేందుకు అనుమతించడం అంటూ నినాదాలు చేశారు. మాట్లాడేందుకు అనుమతించాలని ఖర్గే కూడా పదేపదే అభ్యర్థించారు. తాము తమ అభిప్రాయాలను తెలిపేందుకు అవకాశమివ్వాలని కోరారు. అసత్యాలు చెప్పడం ఆపండి. సిగ్గు పడండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఛైర్మన్ సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి

వారితో మనస్ఫూర్తిగా మాట్లాడతానని తెలిపారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాథలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్బంధనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి.. కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు. శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనే కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పుడిదాక ఓపికతో ప్రజా సమస్యలపైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద భిక్షమయ్య గౌడ్, కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

కుంభకోణంలో అరెస్టయి తిహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ దొరుకుతుందన్న ఆశలు అడియాసలుగానే మారుతున్నాయి. అయితే కవిత.. ఈడీ, సీబీఐ కేసులకు సంబంధించి ఆమె పెట్టుకున్న బెయిల్ పిటిషన్లను ఈ నెల 1న ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మహిళ అనే కారణంతో కవితపై సానుభూతి చూపలేమని కోర్టు స్పష్టం చేసింది. ఒక విద్యావంతురాలిగా పలుకుబడి కలిగిన మహిళగా ఆమె చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కాబట్టి ఈ కేసులో కవిత పాత్రతో పాటు ఆమెకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాల ఆధారంగా ఆమెకు బెయిల్ ఇవ్వాలా.. వద్దా? అనే నిర్ణయముంటుందని వెల్లడించింది. ఈడీ సేకరించిన సాక్ష్యాలను బట్టి ఢిల్లీలో కొత్త మద్యం విధానం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కవిత కూడా ఒకరని..ఈ కేసులో మరికొందరు నిందితులు కూడా ఆమె తరఫునే పనిచేశారని తేలిందని హైకోర్టు పేర్కొంది. ఫలితంగా ఆమెను ఓ నిస్సహాయ మహిళగా భావించలేమని కోర్టు స్పష్టం చేస్తూ ఆమె బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.

## బాబా అనుచరుల వల్లే హత్రస్ ఘటన

### - ప్రాథమిక దర్యాప్తులో ధృవీకరించిన పోలీసులు

ఈ 'సత్సంగ్'కు హాజరయ్యారు. మధ్యాహ్నం 12.30కి బాబా వేదిక వద్దకు చేరుకున్నాడు. దాదాపు గంటపాటు ఆ కార్యక్రమం కొనసాగింది. 1.40గంటల ప్రాంతంలో భోలే బాబా బయటకు వచ్చాడు. వేదిక నుంచి వెళ్లే క్రమంలో దర్శనం కోసం భక్తులు ఆయన వెంట పరుగెత్తారు. ఆయన పాదాల వద్ద మట్టిని తీసుకునేందుకు ప్రయత్నించారు" అని జిల్లా అధికారులు దర్యాప్తులో పేర్కొన్నారు.

## వందే భారత్‌లో వర్షపు నీరు లీకేజీ

స్పందించారు. "వందేభారత్‌లో ఇప్పటివరకు క్యాటరింగ్ సమస్యే ఉండేది. ఇక నుంచి మరో కొత్త సమస్యను ఎదుర్కొవాలి" అని ఒకరు.. "ఇకపై ప్రయాణికులు తడుస్తూ ప్రయాణించవచ్చు. ధర ఎక్కువ సేవలు తక్కువ" అని కామెంట్లు గుప్పించారు. తాజా ఘటనపై ఉత్తర రైల్వే స్పందించింది. నీరు లోనికి రావడానికి గల కారణాన్ని వివరించింది. "ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. నీటి పైపులు తాత్కాలికంగా మూసుకుపోవడంతోనే ఈ విధంగా జరిగింది. నీరు లోనికి చేరింది. ఇలాంటి తప్పిదాలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్త పడతాం" అని ఓ ప్రకటనలో ప్రయాణికులను క్షమాపణలు కోరింది.

## నేడు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

### - నీట్ , నెట్ పరీక్షల లీకేజీపై నిరసన

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):



నీట్, నెట్ పరీక్షల లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ జులై 4న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఎన్టీఏ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాపై నిరసన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో 65 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. కాగా, నీట్, నెట్ పరీక్షల లీకేజీపై పార్లమెంట్‌లో మోదీ సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నీట్, నెట్ మాత్రమే కాదు.. గత కొన్నేళ్లుగా అన్ని పరీక్షల పేపర్ లీకేజీల వల్ల విద్యార్థులు, అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యాశాఖపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. పరీక్షలు వారి జీవితాలకు సంబంధించినవని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు. మరోవైపు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జూలై 17న తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించగా.. ఆ రోజు తెలంగాణలోనే కాకుండా ఏపీలో కూడా సెలవు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలకు కూడా ఈ సెలవు వర్తిస్తుంది. ఆ రోజు తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు. అలాగే ఈ నెలలో మరో సెలవు కూడా రాబోతోంది. జులై 27న పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రానున్నాయి. ఎందుకంటే ఆ రోజు తెలంగాణ ప్రభుత్వం బోనాలు పండుగను పురస్కరించుకుని సెలవు ప్రకటించింది. తెలంగాణలోని ప్రధాన పండుగల్లో బోనాలు ఒకటి. 7 జూలై 2024న గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి మొదటి బోనం సమర్పించి బోనాలు ప్రారంభమవుతాయి. ఈ క్రమంలో జూలై 27వ తేదీని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించారు. ఆ రోజు శనివారం మరియు మరుసటి రోజు జూలై 28 ఆదివారం. ఈ లెక్కన రెండు రోజుల సెలవు రాబోతోంది.

# విభజన చట్టంలో విలీన మండలాలు లేవు

**కుట్రపూరితంగా బిజెపి, బిఆర్ఎస్ ఏపిలో కలిపాయి**

**ఈ మండలాల కోసం బిఆర్ఎస్ ఏనాడు పోరాడలేదు**

**విలీన మండలాల కోసం హరీష్ రావు దీక్ష చేయాలి**

**రైతురుణమాఫీపై ప్రశ్నించే అధికారం బిఆర్ఎస్‌కు లేదు**

**అధిష్టానం ఆదేశాలతో మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ నియామకం**

**మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్,జూలై3 (ప్రజా మంటలు):



ఏడు మండలాలు ఏపీలో విలీనం కావడానికి కారణం బీఆర్ఎస్సేనని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏడు మండలాల విలీనం అంశం లేదన్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతే ఏడు మండలాలు ఏపీలో కలిపారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలన్నారు. హరీశ్ రావు టైంపాస్ మాటలు బంద్ చేయాలని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ చేసిన తప్పులు చెయ్యబోమని చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఏడు మండలాలను తిరిగి రప్పించే విషయంలో ఏనాడూ కెసిఆర్ కొట్లాడలేదని అన్నారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విభజన సమయంలో ఈ అంశాలను తేలేదన్నారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. ఏపీలో కలిపిని ఏడు మండలాలను వెనక్కి తీసుకొచ్చిన తర్వాతే ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని..దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలిని హరీశ్ రావు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. పుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు. భూ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యకు కారణమైన ఎవర్నీ వదిలిపెట్టబోమన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలు ఆపాలన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. గత సర్కార్ లక్ష కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై మాటతప్పేది లేదన్నారు. తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కూడా కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగిస్తామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రైతు భరోసా మొత్తంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రజలు కట్టిన పన్నులు ఎక్కడా వృథాగా పోకూడదనే ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నాం. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో మా సొంత నిర్ణయాలు ఉండవు. అన్ని జిల్లాల్లో ప్రజలందరితో చర్చించిన తర్వాత ఓ నివేదిక తయారు చేస్తాం. దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత విధివిధానాల ఖరారు ఉంటుంది. సంపద సృష్టించి ప్రజలకు పంచాలన్నదే మా ఆలోచన. రైతులు, పన్ను చెల్లింపుదారులు, మీడియా మిత్రులతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటాం అని భట్టి తెలిపారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురుశిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలాసార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు. పదేండ్ల పెండింగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు కు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల జులై 03 (ప్రజామంటలు):

జిల్లాలోని మండల విద్యాధికారులకు మరియు సమస్త ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు తెలుపునది ఏమనగా తేది 05.09.2024 న నిర్వహించనున్న "గురుపూజోత్సవము "(ఉపాధ్యాయ దినోత్సవం)" పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను "జాతీయ స్థాయి అవార్డు" కొరకు జిల్లాలోని అర్హత కలిగిన అన్ని కేటగిరీలలో గల ఉత్తమ ఉపాధ్యాయులను ఆన్ లైన్ లో http://nationalawardstoteachers. education.gov.in లో వారి యొక్క వివరాలు నిర్ణీత నమూనాలో ఆన్ లైన్ వెబ్ పోర్టల్ అప్లికేషన్స్ లో చివరి తేది: 15.07.2024 లోగా అప్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాధికారి, జగిత్యాల కోరనైనది మరియు ఆన్ లైన్ అప్లోడ్ చేసినా ఒక సెట్ కార్యాలయములో సమర్పించగలరని తెలిపారు.

# ఏపికి అన్నివిధాలుగా అండ దక్కాలి

## గతంలో లాగా దాటవేత ధోరణి పనికిరాదు

## సమస్యలపై గట్టిగానే బాబు నిలదీయాలి



**అమరావతి,జూలై 3 (ప్రజా మంటలు):** ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థికలోటు భర్తీ గురించి ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. సిఎం చంద్రబాబు ఇప్పుడు ఈ సమస్యలను గట్టిగానే ప్రస్తావించాల్సి ఉంటుంది. ఢిల్లీ పర్యటనలో సమస్యలను గట్టిగానే చెప్పగలగాలి. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేతకు కూడా కేంద్రం ప్రకటించడం లేదు. విశాఖ ఉక్కు కార్మికులకు భరోసా ఇవ్వలేక పోతోంది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడడంలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయ కోణంలో ఆడుకోవడం తప్ప కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే సత్తా కూడా కానరావడం లేదు. ఇకపోతే దేశంలో అనేక అవకతవకలు సాగుతున్నాయి. ప్రజలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఉపాధి కోసం విదేశాల బాట పట్టారు. నిత్యం నరక అనుభవిస్తున్నా సమస్యలపై మోడీ చిత్తశుద్ది ప్రకటించడం లేదు. మోడీ సొంత ఎజెండాతో పోతున్నారే తప్ప దేశం ఎజెండాను భుజాన వేసుకోవడం లేదు. ఎన్నికల్లో గెలవడం ఎలా అన్న పద్దతి పోవాలి. ఎల్ఐసి, విశాఖ ఉక్కుల ప్రైవేటీకరణలపైనా చర్చించాలి. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించే అవకావం విపక్షాలకు ఇవ్వాలి. పార్లమెంటు ప్రజల కోసం అన్న విషయం మరవరాదు. అధికారంలో ఉన్నామన్న ధీమాలో తమకు సంబంధించిన వ్యవహారంగా చూడరాదు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. ధరల పెరుగుదల అందనంతగా ఉంది. విద్యుత్, సాగునీటి రంగాలు దుర్భరంగా ఉన్నాయి. వ్యవసాయ రంగం కుదేలవుతోంది. అలాగేపంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. వీటిని అధిగమించేందుకు తీసుకునే నిర్ణయాలపై పార్లమెంటులో చర్చించాలి. అప్పుడే సమగ్రమైన చర్చ ద్వారా సమస్యకు పరిష్కారం దక్కగలదు. ఈ సమస్యలపై ఈ సమావేశాల్లో ఏ మేరకు చర్చ చేస్తారన్నది ప్రజలు కూడా గమనించాలి. పాలకుల తీరును గమనించి అప్రమత్తంగా ఉండకుంటే మనకే మోసం అని గుర్తించాలి. ఈ క్రమంలో చంద్రబాబు గతానికి భిన్నంగా విభజన సమస్యలపై గట్టిగా పట్టుబట్టాలి. ఎపి ఆర్థికంగా గట్టెక్కేందుకు అవసరమైన ప్రతిపాదనలను కేందరం ముందుంచాలి. వాటిని సాకారం చేసుకునే విధంగా పోరాడాలి. మోడీ కూడా రాష్ట్రాలకు అండగా నిలవాలి. సమస్యలపై సత్వరంగా సానుకూలంగా స్పందించాలి. ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు నాయుడు తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతిలో చంద్రబాబు పర్యటన పూర్తయింది. రాజధానికి జరిగిన నష్టంపై సీఎం ఓ అంచనాకు వచ్చారు. వాటిపై శ్వేతపత్రాలు కూడా విడుదల చేశారు. ఇక త్వరలో ఏపీ బడ్జెట్ కూడా ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో అమరావతి, పోలవరంపై ఫోకస్ పెడుతూనే, మిగిలిన అంశాలకు సంబంధించి కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేందుకు సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగానే ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబుతో పాటు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇతర మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నారు. జూలై 4న ఉదయం ప్రధాని అపాయింట్మెంట్ దొరకడంతో ఆయనను కలిసిననంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు అందుబాటులో ఉన్న ఇతర మంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి నిధుల విషయంలో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాల్సిన అంశాలపై సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం, రాష్ట్ర విభజన హామీలు, పెండింగ్ సమస్యలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ఏయే ప్రాజెక్టులు, స్కీములు కేంద్రం నుంచి రాబట్టవచ్చో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని ప్రధానికి వివరించి.. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు వీలైనన్ని ఎక్కువ నిధులు సేకరించేలా ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇక పారిశ్రామిక రంగానికి రాయితీ, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించేలా కేంద్ర పెద్దలను కోరనున్నారని తెలుస్తోంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి ఢిల్లీ పర్యటన కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మందిలో ఆసక్తి నెలకొంది. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉండటం, అందులోనూ టీడీపీ ఎంపీల బలం కేంద్రానికి అవసరం ఉండటంతో ఈసారి నిధులు, ప్రయోజనాలు రాష్ట్రానికి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని చాలా మంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నీట్‌ను తొలించడం మంచిదే

## తమిళ అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతించిన విజయ్



**చెన్నై,జూలై3 (ప్రజా మంటలు):** నీట్‌ను రద్దు చేయడంతో పాటు, నీట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తమిళనాడు అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని నటుడు తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ స్వాగతించారు. నీట్ అవసరం లేదని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యూజీ-2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. అదే సమయంలో పేపర్ లీక్ ఘటనలు వెలుగులోకి రావడం దుమారం రేపింది. దీనిపై చర్చ జరపాలని పార్లమెంట్‌లో విపక్షాలు పట్టుబడు తున్నాయి. ఈ పరిణామాల మధ్య ప్రముఖ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ తొలిసారి స్పందించారు. నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు. అది ఈ దేశానికి అవసరం లేదు. నీట్ నుంచి మినహాయింపు ఒక్కటే పరిష్కారం. ఆ పరీక్షకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నాను. తమిళనాడు ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రాన్ని కోరుతున్నాను. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు తీసుకురావాలి. తాత్కాలిక పరిష్కారంగా రాజ్యాంగాన్ని సవరించి 'ప్రత్యేక ఉమ్మడి జాబితా'ను తయారుచేయాలి. దానికింద విద్య, ఆరోగ్యాన్ని చేర్చాలని సూచించారు.ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది. వైద్యసీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయింపులు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టగా అధికారపక్షంతోపాటు విపక్ష నేతలు కూడా ఆమోదం తెలిపారు. నీట్ పరీక్ష వద్దని తమిళనాడు పదేపదే చెబుతోందని ఆ సందర్భంగా గుర్తు చేసిన డీఎంకే ఎంపీ కనిమొళి.. నీట్ నిర్వహణలో డొల్లతనం బయటపడిందన్నారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారని పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో మే 5న నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 4,570 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే.. 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం. అంతేకాకుండా ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన పలువురు విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు దారితీసింది.

# తిరుమలకు బయలుదేరిన అమరావతి రైతులు

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణ్




**గుంటూరు,జూలై 3 (ప్రజా మంటలు):** తిరుమల శ్రీవారికి మొక్కులు చెల్లిం చుకునేందుకు రాజధాని అమరావతి ప్రాంత రైతులు బయల్దేరారు. రాజధాని ఉద్యమం విజయం సాధిం చడం, అమరావతి రూప శిల్పి చంద్రబాబు సీఎం కావడంతో మొక్కులు చెల్లిం చాలని నిర్ణయించుకున్నా రు. రైతులు, మహిళలు పెద్ద ఎత్తున బస్సుల్లో బయల్దేరి తిరుమలకు వెళ్లా రు. ఈ బస్సులను తెదేపా ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ జెండా ఊపి ప్రా రంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రపంచస్థాయి గుర్తింపు పొందేలా రాజధాని అమరావతి రూపుదిద్దుకుంటుందన్నారు. ప్రజలందరి సలహాలు, సూచనలతో అద్భుతంగా ప్రజారాజధాని నిర్మాణం చేస్తారని చెప్పారు.



## తిరుమ ప్రసాదాల్లో మార్పు లేదు

### వివరణ ఇచ్చిన టిటిడి అధికారులు

**తిరుమల,జూలై 3 (ప్రజా మంటలు):** శ్రీవారికి నివేదించే అన్న ప్రసాదాల తయారీలో మార్పులంటూ తప్పుడు ప్రచారం జరుగుతోందని తితిదే తెలిపింది. సేంద్రియ బియ్యం వాడకాన్ని నిలిపివేసి.. గతంలో వినియోగించే బియ్యాన్ని వాడాలని తితిదే నిర్ణయించినట్లు సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోందని.. అది పూర్తిగా అసత్యమని స్పష్టం చేసింది. ఇటీవల అర్చకులు, ఆలయ అధికారులతో ఈవో శ్యామలరావు నిర్వహించిన సమావేశంలో స్వామివారికి నివేదించే అన్నప్రసాదాలు, వాటి దిట్టం గురించి సుదీర్ఘంగా చర్చించారని తెలిపింది. అయితే దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. కానీ.. అన్నప్రసాదాల తయారీలో మార్పులు చేసినట్లు కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని భక్తులకు తితిదే సూచించింది.

# పోలవరంపై ఇక నాన్చివేత కుదరదు

## సత్వరం పూర్తి చేసేలా కేంద్రం సహకరించాలి

## చంద్రబాబు దక్షతకు ఇక పరీక్షా కాలం

**విజయవాడ,జూలై 3 (ప్రజా మంటలు):** పోలవరం పూర్తి చేయడానికి ఉమ్మడి ఆంధ్రాలో మొదలైన ప్రయత్నాలు నేటికి కూడా సాకారం కాకపోవడం దారుణం కాక మరోటి కాదు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం ఇద్దరి వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలో దీనిపై ప్రయత్నాలు జరిగాయి. విభజన తరవాత కేంద్రం దీనిని చేపడతామని ప్రకటించింది. అయితే పదేళ్లు దాటినా పోలవరం అడుగు ముందుకు పడలేదు. జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో పోలవరాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. జాతీయ ప్రాజెక్టుగా దీనిని పూర్తి చేయించడంలో కేంద్రం కూడా నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీనిపై మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ గతంలోనే సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బతికి ఉండగా పోలవరం పూర్తికావడం అసాధ్యమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకోవాల్సిన అసవరం ఉంది. కేందప్రభుత్వ నిధులతో జాతీయ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు ముందుకు సాగుతాయన్న భరోసా ఇప్పుడు బలపడింది. సిఎంగ చంద్రబాబు రావడంతో ఇప్పుడు ఆయన ప్రతిష్టాత్మకంగా దీనిని చేపట్టారు. పోలవరం ప్రాజెక్టు వ్యయ అంచనా ప్రస్తుతానికి 55,657 కోట్ల రూపాయలకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదాను ప్రకటించిందే గానీ పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయడంలేదని, ఏపీ ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను కూడా కేంద్రం రియంబర్స్ చేయడం లేదని, దాంతో ప్రాజెక్టు నిర్మాణాలన్నీ నత్త నడకన సాగుతున్నాయని కొందరు ఇంజనీ రింగ్ అధికారులే అంగీకరిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ సుమారు 25వేల కోట్ల రూపాయల వరకే ఖర్చు చేశారని, ఇంకనూ 31 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు.సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఇది ప్రధాని చర్చ కానుంది. దీనికి నిధుల కేటాయింపుపై కేంద్రాన్ని కోరే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఏపీకి రావాల్సి ఉందని, ఆ నిధులను కేంద్రం విడుదల చేయడంలేదని తెలిపారు. ఇలా ఏపీ ప్రభుత్వ కేటాయింపులు తక్కువగా ఉండటం, అటు కేంద్ర ప్రభుత్వం కూడా రియంబర్స్ చేయాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా తాత్సారం చేస్తుండటంతోనే నిర్ణీత గడువులోగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు పూరతి చేయలేక పోయారు. ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిర్దేశించుకొన్న కాలపరిమితి ని 2005 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు మార్చుకొంటూ పోయారని నీటిపారుదల శాఖలోని కొందరు సీనియర్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. అంతేగాక ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయ అంచనాలను కూడా అయిదుసార్లు పెంచుకొంటూ పోయారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయహోదాను కల్పించిన తర్వాత కూడా మూడు సార్లు వ్యయ అంచనాలను సవరించాల్సి వచ్చింది. దీంతో పోలవరంపై రాజకీయంగా అనేక విమర్శలు, తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎపి ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు ఒక ఎటిఎం మాదిరిగా మారిపోయిందని కూడా వ్యాఖ్యానించి సంచలనం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు, ఆ ప్రాజెక్టు వ్యవహారాలన్నింటినీ తాము నిశితంగా పరిశీలిస్తున్నామని ఆ ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. ఇంతటి భారీ నిర్మాణాలను చేపట్టాలంటే జీవనది అయిన గోదావరికి వరదలు లేని సమయంలో సాధారణంగా ఉండే కొద్దిపాటి ప్రవాహాన్ని కూడా దారి మళ్ళించి నిర్మాణాలు చేపట్టాలని వివరించారు. అయితే అందులో కేవలం స్పిల్‌వే మాత్రమే పూర్తయ్యింది. మిగతా స్పిల్ ఛానెల్, అప్రోచ్ ఛానెల్, కనెక్టివిటీలు పూర్తికానేలేదు.అంతేగాక భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలను పూర్తి చేయడానికి మరో నాలుగు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాల్సి ఉందని, నిధుల కొరత సమస్య తీవ్రంగా ఉండటంతో భూసేకరణ, నిర్వాసితుల కాలనీల నిర్మాణాల జోలికి వెళ్ళడంలేదని వివరించారు. ఇలా సమస్యల సుడిగుండంలో పోలవరం ప్రాజెక్టు ఉందని, నిర్ణీత గడువులో పూర్తి చేయడం సాధ్యంకాదని గత ప్రభుత్వం చేతులెత్తేసింది. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు మళ్లీ కంకణం కట్టుకున్నారు. మూడేళ్లలో పూర్తి చేస్తామని అన్నారు. కేంద్రం సహకరిస్తే పనులు వేగం పుంజుకుంటాయి.

# తిరుమల కాలినడక భక్తులకు మరింత భద్రత

## మెట్ల మార్గంలో భద్రత కట్టుదిట్టం చేసే యత్నం

## అధికారులతో సమీక్షించిన ఇవో శ్యామలరావు

**తిరుమల,జూలై 3 (ప్రజా మంటలు):** తిరుమల శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చే భక్తుల భద్రతకు టీటీడీ మరింత ప్రాధాన్యత ఇవ్వబోతోంది. అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గంలో కొండ మెట్లు ఎక్కే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. తరచూ జంతువులు రాక వల్ల కలుగుతున్న భయాందోళనలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి శ్రీపద్మావతి గెస్ట్ హౌస్‌లో ఏపీ ఫారెస్ట్ అధికారులతో పాటు టీటీడీ ఫారెస్ట్, ఇంజనీరింగ్, సెక్యూరిటీ విభాగాలతో కాలిబాట భక్తుల భద్రత, తీసుకుంటున్న చర్యలపై ఈవో శ్యామల రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ కమిటీ ప్రతిపాదనలు, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సైంటిస్ట్ టీం చేసిన ప్రతిపాదన లను ఏపీ ఫారెస్ట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఈవోకు వివరించారు. ప్రతిపాదనల్లో ఏ పనులు చేపట్టారు, ఎన్ని పురోగతిలో ఉన్నాయనే అంశాలపై కూడా ఈవో సమీక్షించారు. నడక మార్గంలో చిరుతల సంచారంపై చర్చించారు. ప్రస్తుతం ఉన్న ట్రాప్ కెమెరా లే కాకుండా చిరుతలు, ఇతర జంతువుల సంచారం తెలుసుకొనేందుకు మరిన్ని ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలిపిరి నడక మార్గంలో 7 వ మైలు నుంచి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు సంచరించే జంతువుల కదలికలను ఎప్పటి కప్పుడు కంట్రోల్ రూంకు తెలిసేలా సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగు పరచాలన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఈవో శ్యామల రావు ఆదేశించారు. జంతువుల కదలికలపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు భద్రత విభాగానికి తెలియజేయడం ద్వారా భక్తులకు హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉంటుందన్నారు. నడక మార్గంలో చేపట్టాల్సిన చర్యలు, నిర్మాణ పనులపై జాయింట్ కమిటీ ఇచ్చిన ప్రతిపాదన లపై ఆరా తీశారు. పనులు చాలా ఖర్చుతో కూడుకున్నవిగా భావించారు. తక్కువ ఖర్చుతో అయ్యే నిర్మాణాలను ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని కమిటీని కోరాలన్నారు. కాలినడక మార్గంలో ఏ సమయాల్లో భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, ఏ సమయాల్లో చిరుతలు ఈ ప్రాంతంలో తిరుగుతున్నాయన్నదానిపై అటవీ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాలినడక భక్తులకు నిర్దేశిరచిన సమయాల్లోనే తిరుమల కొండకు చేరుకునేలా సమయాల్లో మార్పులు చేయాల్సిన అవసరాన్ని ఈవో దృష్టికి తీసుకువచ్చారు అధికారులు. ఈ మేరకు అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్?కు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వీ జూ పార్క్ క్యూరేటర్ సెల్వం, తిరుపతి డిఎఫ్ఓ సతీష్, టిటిడి సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డితో పాటు టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు, టిటిడి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి సమీక్షలో పాల్గొన్నారు.

# నగరంలో హోటళ్లపై కొనసాగిన దాడులు

### పలు హోటళ్లలో కుళ్లిన మాంసం, ఆహారం గుర్తింపు

**హైదరాబాద్,జూలై 3 (ప్రజా మంటలు):** నగరంలో టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలి, నానక్‌రామ్ గూడలోని ప్రముఖ రెస్టారెంట్లపై బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. తబలారస రెస్టారెంట్‌లో కల్తీ ఆహార పదార్థాలతో వంటకాలు చేయడాన్ని గుర్తించారు. ఫ్రిజ్‌లో కుళ్ళిన రొయ్యలు, గడువు ముగిసిన పన్నీర్, పుట్టగొడుగులు ఉన్నట్లు అధికారులు గుర్తిం చారు. నాన్ వెజ్ వంటకాల్లో మోతాదుకు మించి కలర్స్ వేస్తు న్నట్లు ధ్రువీకరిం చారు. కూన మటాటా చైనీస్ రెస్టారెంట్‌లో నాణ్యత లేని ఆహార పదార్థాలతో వంటలు తయారు చేస్తున్నట్లు సోదాల్లో బయట పడింది. అలాగే కిచెన్‌లో అపరిశుభ్రతమైన వాతావరణాన్ని గుర్తించారు. అయితే ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికెట్లు లేకుండానే రెస్టారెంట్ల నిర్వహణ జరుగుతోంది అధికారులు తెలిపారు. ఆహార పదార్థాల శాంపిల్స్‌ను ల్యాబ్ పంపించారు. అలాగే పలు రెస్టారెంట్లకు టాస్క్ ఫోర్స్ అధికారులు నోటీసులు ఇచ్చారు.

# రైలు కిందపడి ఎఎస్సై ఆత్మహత్య

**కడప, జూలై 3 (ప్రజా మంటలు):** వైఎస్సార్ కడప జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కమలాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై నాగార్జునరెడ్డి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఎప్పటిలాగే నైట్ డ్యూటీ పూర్తి చేసుకున్న నాగార్జునరెడ్డి బుధవారం ఉదయం ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో తాటిగొట్ల సమీపంలో రైలు కింద పడి బలవ్మరణానికి పాల్పడ్డారు. అయితే చనిపోయే ముందు ఆయన తన యూనిఫామ్‌ను తీసేశారు. దాన్ని నీట్‌గా మడతపెట్టి పక్కనబెట్టారు. అనంతరం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నాగార్జున రెడ్డి ఆత్మహత్యతో తోటి పోలీసులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. ఏఎస్సై నాగార్జున రెడ్డి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆరా తీస్తున్నారు.

# తాగుబోతు భర్తను కడతేర్చిన భార్య

### టార్చర్ తట్టుకోలేక స్క్రూడ్రైవర్‌తో పొడిచి హత్య

**విజయవాడ,జూలై 3 (ప్రజా మంటలు):** బంటుమిల్లి మండల పరిధిలోని చిన్న తుమ్మిడి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భార్యాభర్తల మధ్య వివాదం హత్యకు దారి తీసింది. భర్త పెట్టే చిత్ర హింసను భరించలేక భార్య.. స్క్రూ డ్రైవర్‌తో భర్తను పొడిచి చంపేసింది. అప్పారావు, కీర్తనలకు తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. అప్పారావు దంపతులకు ఏడేళ్ల బాబు ఉన్నాడు. వీరిద్దరూ తుమ్మిడి గ్రామంలో నివాసముంటు న్నారు. అప్పారావు తరచూ తాగి వచ్చి కీర్తనను హింసిస్తున్నాడని సమాచారం.

# పార్లమెంట్ ప్రతిష్ఠను దిజార్చరాదు !

లోక్‌సభలో విపక్షాల బలం పెరగడంతో సమస్యలపై చర్చకు అవకాశం వచ్చింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై చర్చ చేయడానికి కార్యాచరణతో ముందుకు రావాలి. బలమైన విపక్షంగా కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వానికి వణుకు పుట్టించేలా పనిచేయాలి. అంతేగానీ హిందువులను నిందించడం లేదా, గోలచేయడం ద్వారా ప్రజల సమస్యలను ప్రస్తావించలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లో పనితీరు ముఖ్యం. అయితే అందుకు భిన్నంగా విపక్ష నేతలు వ్యవహరిస్తూ..పార్లమెంట్‌ను అపహాస్యం చేస్తున్న తీరు గర్హనీయం. పద్ధతులు, సంప్రదాయాలు కొనసాగించాల్సిన విపక్షం అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం కాక మరోటి కాదు. విపక్షనేత రాహుల్ హిందువులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలు దారుణం. ఈ దేశం ఎంతగా గాయపడ్డదో..ఎంతగా చితికి పోయిందో చరిత్ర చదివి తెలుసు కోవాలి. ప్రధాని అన్నట్లుగా రాహుల్ నిజంగానే పిల్ల చేష్టలు చేస్తున్నారు. ఆయనకు హుందాతనం లేకుండా పోయింది. హిందువులను ఉగ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన తీరు దుర్మార్గం. హిందువుల ఉగ్రవాదులు అయితే ఈ దేశంలో దాడులు జరిగేవి కావు. ముస్లింలు, కుషాణులు, బ్రిటిషర్లు, ఫ్రెంచ్, డచ్చ్ వారు ఇక్కడకు వచ్చే ధైర్యం చేసేవారు కాదు. భారతీయులు శాంతికాముకులు కనుకనే వీరంతా దాదాపు 15,16 శతాబ్దాలు పాలించారు. ఇక్కడ ఆలయాలను ధ్వంసం చేసినా, మతమార్పిడులు చేసినా, మానభంగాలు చేసినా, ఆస్తులను ధ్వంసం చేసినా, నలందా లాంటి విశ్వవిద్యాలయాలను తగులబెట్టినా సహించారు. దేశాన్ని ముక్కలు చేసినా సహించారు. ఇవన్నీ చరిత్ర. కాల్పనికం కాదు. వీటిని రాహుల్ చదివి అర్థం చేసుకోవాలి. కుటుంబ పరంగా అందలం దక్కించుకున్న రాహుల్ భారతీయులు గురించి తెలుసుకోవాలి. పార్లమెంటులో ఏదేని అంశంపైనా చర్చకు ఓ పద్దతి, నిబంధనలు ఉంటాయి. వాటిని గుర్తించి చర్చ చేయించేలా, ప్రభుత్వాన్ని నిలదీయాలి. కానీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో చేపల మార్కెట్లో లాగా నినాదాలు చేయడం, అల్లరి చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ప్రధాని ప్రసంగం వినడం ఇష్టం లేకపోతే పార్లమెంటును వీడాలి. అంతేగానీ గోలచేయడం దారుణం. చివరకు పెద్దల సభలో కూడా గోలచేసిన తీరు క్షంతవ్యం కాదు. లోక్‌సభలో గంటల పాటు గోల చేస్తున్నా..వారిని రాహుల్ వారించక పోవడం రాహుల్ పిల్లచేష్టలకు పరాకాష్టగా చూడాలి. ప్రధాని, మంత్రుల, విపక్ష సభ్యులు అంతా కూడా పార్లమెంటులో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్యలను పరిష్కరించకున్నా ఫర్వాలేదు. కానీ వాటిపై చర్చకు ఆస్కారం ఇవ్వాలి. దేశంలో ఉన్న సమస్యలు కనీసం ప్రజలకైనా తెలియాలి. ప్రజలు ఏయే సమస్యలు ఎలా ఎదుర్కొంటున్నారో పార్లమెంటులో చర్చ ద్వారా దేశ ప్రజలు గుర్తించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎన్నడూ జరగనన్ని నేరాలు, ఘోరాల సంఘటనలు దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ అనేకం జరుగుతన్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ఇవన్నీ ప్రస్తావించాల్సి ఉండేది. నీట్‌పైనా ప్రస్తావించారు. వీటికి ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో నిలదీసే అవకాశం కూడా ఉంది. కానీ విపక్షం అలా చేయకుండా గోలతో పార్లమెంటును మార్కెట్‌కన్నా అధ్వాన్నంగా చేశారు. స్కూళ్లో పిల్లలు అల్లరి చేస్తే టీచర్లు దండస్తారు. ఇక్కడ వీరిని ఎవరు దండించాలి. ఇలాంటి వారు పార్లమెంట్ సభ్యులగా అర్హులా అన్నది తేల్చాలి. ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోక పోవడంపై మార్పు కానరావడం లేదు. పార్లమెంట్ అంటే మోడీ లేదా విపక్ష పార్టీలకో సంధించిన వ్యవహారం కాదు. ఇది దేశ ప్రజల ఆస్తి. వీరు సమస్యలను చర్చించి పరిస్కరించాలని ప్రజలు ఎన్నుకుని పంపారు. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. వాటిపైన చర్చచేయాలి. ఎవరు బాధ్యులో ఎవరు బాధ్యులు కాదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఐటి,ఇడి దాడుల పైనా చర్చించాలి. అక్రమా లను నిలదీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. ప్రధాని మోడీ చెప్పిన లెక్కలపై కసరత్తు చేసి,నిజాలు బయట పెట్టాలి. అలాగే రాష్ట్రాలకు నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బులపైనా జవాబుదారీ తనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇచ్చాయో సిఎంలు ప్రకటించాలి. నిధులపై చర్చ చేయాలి. ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం జరిగితే వాటిపైనా చర్చించాలి. ప్రజలను మోసం చేస్తూ ఎంతకాలం ఇలా పరస్పర విమర్శలు చేసుకోవడం తగదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. ఎంపిలు కూడా చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఉదాసీనంగా ఉంటోంది. ప్రధాని మోడీ తన ప్రసంగంలో అనేకానేక అంశాలను ప్రస్తావించారు. అందులో సత్యాలు, అర్ధసత్యాలు కూడా ఉన్నాయి. సమస్యలపై చర్చ ద్వారా వీటిని ఎండగట్టవచ్చు. బడ్జెట్ సమావేశాలు మున్ముందు రాబోతున్నాయి. ఈ సమయంలో కూడా చర్చ చేయవచ్చు. అలాగే ఆర్థికరంగాన్ని దివాళా తీయిస్తున్నా నగదు బదిలీ పథకాల ను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, నీట్ అవినీతి వంటివన్నీ చర్చకు అర్హమైన అంశాలే. అయితే వీటిపై చర్చ సాగాలి. ఎలాచేస్తే చర్చకు వస్తుందో పార్లమెంట్ సభ్యులు తెలుసుకోవాలి. గోల చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. రాజకీయ లబ్ది నెరవేరదు కూడా. అందువల్ల బలమైన విపక్షం బలహీనమైన పనులు చేయరాదు. గోలచేయడ మానుకోవాలి. పార్లమెంటును సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు.

# దేవుడు ఎక్కడ ?






అమరావతి రాజ్య పరిధిలో సదానందుడు .అతని ఆశ్రమనికి కావలసిన సదుపాయాలు అన్ని ఆరాజ్య పరిపాలకుడు ఏర్పాటు చేసేవాడు.తన విద్యార్థులను సమావేసపరచి "నాయనలారా సాటి మనిషి కష్టలను చూసి స్పందించనివారు అధములు,సానుభూతి చూపేవారు మధ్యములు, స్వయంగా ఆదుకునేవారు ఉత్తములు. చతురాశ్రమ ధర్మాలు గురించి తెలుసుకొండి.

హిందూ సంస్కృతిని అనుసరించి మానవుడు నాలుగు ఆశ్రమ ధర్మాలలో ఏదో ఒకదానిని స్వీకరించి జీవన్ముక్తిని పొందవచ్చు. అవి:

1. బ్రహ్మచర్యము
2. గృహస్థము
3. వానప్రస్థము
4. సన్యాసము

ఈ ఆశ్రమములను చతుర్వర్ణాలలో మానసిక సంస్కారమును బట్టి అందరూ ఆచరించవచును.

బ్రహ్మచారికి వేదాధ్యయనము, గురు శుశ్రూష, ఇంద్రియ నిగ్రహము, పెద్దలయందు గౌరవము ప్రధాన ధర్మములు.

గృహస్థునకు ఏకపత్నీవ్రతము, తల్లిదండ్రుల సేవ, అతిథి సత్కారము, ధర్మ సంతానము, ఆచార నిర్వహణము, ఆనాథులయందు ఆదరణ, బీదలకు సహకారము ప్రధానములు.

వానప్రస్థుడు ధర్మ వ్యవహారబద్ధుడై వయోభారాన్ని దృష్టిలో ఉంచుకొని, కర్మలయందు స్వార్థమును వీడి సంతానమునకు వ్యవహార మప్పగించి ధర్మపత్నితో కందమూలాదుల నాహారించి తపమాచరించడం ధర్మము.

వైర్యాగ్యము కలిగి ధర్మపత్నిని సంతానమున కప్పగించి కామక్రోధాదులను జయించి నిర్లిప్తుడై శేష జీవితమును లోకొద్ధరణకై ధర్మ ప్రబోధనైక లక్ష్యముతో ఆత్మ సాక్షాత్కారంతో సన్యసించుట సన్యాసాశ్రమము.

బ్రహ్మచర్యం,గార్హస్థ్యం,వానప్రస్థం,సన్యాసం అనేవి ఆశ్రమ ధర్మలు.

బ్రహ్మచర్యం: బ్రహ్మచర్యాన్ని ' సావిత్రం ' అంటారు.ఎందుకంటే గాయత్రీ మంత్రోపదేశాన్ని పొంది దాన్ని జపిస్తారు కాబట్టి.ఉపనయం అయిన తరువాత బ్రహ్మచారి మొదటి మూడురోజులు గాయత్రీ మంత్రాన్ని జపించడాన్ని ' ప్రజాపత్యం ' అంటారు.తరువాత వేదంలో చెప్పబడిన వాటిని ఆచరించడాన్ని' బ్రహ్మమని ' వేదాన్నిసంపూర్ణంగా అధ్యాయనంచేసి అనుష్టానం చేయడాన్ని' నైష్ఠికమని ' అంటారు.

గృహస్థాశ్రమం: గృహస్తులు నాలుగు రకాలుగా విభజింపబడ్డారు.పొలం పండించుకు తినేవారిని ' వార్త ' అంటారు.యజ్ఞ సామాగ్రిని సమకూర్చు కోవడాన్ని' సంచయం' అంటారు.గృహస్తుడు ఇతరులను యాచించకుండా జీవించడాన్ని' శాలీనం ' అంటారు.పొలంలో రాలిన గింజలు ఏరుకు తిని జీవించేవారిని ' శిలోంఛం ' అంటారు.

వానప్రస్తం: కందమూలాలు తిని జీవించేవారిని ' వైఖానసులు' అంటారు. కొత్తపంటచేతికి అందగానే ఇంటఉన్న పాత ధాన్యాన్ని దానం చేసే వారిని 'వాఖల్యులు' అంటారు.రోజుకు ఒక దిక్కున యాచనద్వారా జీవించే వారిని ' ఔదుంబరులు ' అని,పండ్లను,ఆకులనుభుజించి జీవనం చేసే వారిని' ఫేనవులు' అంటారు.

సన్యాసులు: సొంతకుటీరంలో తగు కర్మలు ఆచరించేవారిని' కుటీచకులు' అని.కుటీరం లేకుండా కర్మలు నిర్వహించకుండా సంచరించేవారిని ' బహుదకులు' అని,కేవలంజ్ఞానం మాత్రమే కలిగి సంచరించేవారిని ' హంసలని ' జ్ఞానంకూడా పొందకుండా,పరబ్రహ్మ తత్వంలో లీనమయ్యేవారిని ' పరమహంసలు ' అంటారు"అని, ఆరోజు వేదపాఠం చెప్పిముగించాడు.

శిష్యులు అందరు ఆశ్రమంలోనికి వెళ్ళగా శివయ్య అనే శిష్యుడు వినయంగా అక్కడే చేతులు కట్టుకు నిలబడ్డాడు. అదిగమనించిన సదానందుడు "ఏంనాయనా ఏదైనా సందేహంఉందా" అన్నాడు. "ఆచార్యదేవ తమ వద్ద విద్యా ముగించి లోపు నేను తమరి ఆశీర్వాదంతో భగవంతుని చూడదలచాను " అన్నాడు.క్షణకాలం ఆలోచించిన సదానందుడు చిరునవ్వుతో " అలాగే సమయం సందర్భం కలసి వచ్చినపుడు నీకోరిక నెరవేరుతుంది " అన్నాడు .కొద్దిరోజుల అనంతరం రాజధానికి ప్రయాణం చేస్తూ తనవెళ్ళే గుర్రం బండి నడపటానికి శివయ్యను తీసుకువెళ్ళాడు సదానందుడు. బండి తొలుతున్నశివయ్యకు రహదారిపక్కన ఆడుకుంటున్నపిల్లలు ఒక్కసారిగా " కాపాడండి మా సీత బావిలో పడింది " అంటూ కేకలు పెట్టసాగారు.అదివిన్న శివయ్య రహదారిపక్కన బండి ఆపి పరుగున వెళ్ళి దిగుడు బావిలో దూకి ఆపాపని వెలుపలుకు తీసుకువచ్చి పక్కనేఉన్న ఇంటివద్ద వదలి, బండివద్దకు వచ్చాడు. " నాయనా శివయ్య ఆపాప నీకు యింతకు మునుపే తెలుసా? " అన్నాడు సదానందుడు. "లేదు ఆచార్య వాళ్ళేవరో నాకుతెలియదు ,అయినా బాలవాక్కు బ్రహ్మవాక్కు అంటారు.బాలలు దైవానికి ప్రతిరూపాలుకదా! నాకళ్ళముందు ఆపదలో ఉన్నవారిని చూస్తూ కాపాడకుండా ఉండలేకపోయాను." అన్నాడు " శివయ్య మనం చేసే ప్రతి మంచిపని దైవప్రేరణతొనే జరుగుతుంది. వ్యాధిగ్రస్తులు, అన్నార్తులను ఆదుకొవడం వృధ్ధులకు సేవలు చేయడం, దైవదర్మనంతొసమం .యిప్పటికైనా తెలుసుకున్నావా దైవం ఎక్కడో లేదు మనలోనే ఉన్నాడు అని తెలుసుకో " అన్నాడు సదానందుడు.

" అవును ఆచార్య సాటి మనిషికి సహయపడని విద్యా.ధనం వృధా మానవసేవేమాధవ సేవ అని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను " అని చేతులు జోడించాడు శివయ్య.

–బెల్లంకొండ నాగేశ్వరరావు.చెన్నయ్ .
9884429899

# ప"వన్ స్టార్" రాజకీయ కెరటం



ఫిజిక్స్ అరుణ్ కుమార్,
నాగర్ కర్నూల్,
9394749536

సునామీ ఎదురుగా వస్తే ఎలాగ కనపడుతుందో...

తుఫానే తలుపులు తడితే ఎలాగ వినపడుతుందో...

ఎవ్వరికైనా తెలుసా అంటూ జల్సా సినిమా లో పవన్ కళ్యాణ్ క్యారెక్టర్ గురించి ప్రఖ్యాత సినీ రచయిత పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి అక్షరాలవెన్నెల ఇది.మరి నిజజీవితంలో పవన్ ఇలాంటి వ్యక్తే అని మూడుసార్లు వరుసగా ఈ దేశ ప్రధానమంత్రి గా గెలిచిన నరేంద్రమోడీ కితాబిచ్చారు.కానీ పవన్ కళ్యాణ్ నిజ జీవిత ప్రయాణం ఊహించని ఎన్నో మలుపులతో, ఎదురుదెబ్బలతో,అవమానాలతో మరియు అసాధారణ విజయాలతో ముడిపడి వుంది.

తనకు ఏమాత్రం ఇష్టం లేకున్నా అన్నావదిన ల కోసం, సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, అకుంఠిత దీక్ష,పట్టుదలతో తన మార్క్ చూపించాడు.సామాజిక స్పృహతో కూడిన పాటలతో పాటు,ఎంటర్ టైన్మెంట్ అందించాడు.రెండు దశాబ్దాలుగా భారతదేశంలో ఆయనకున్న క్రేజ్ ఇప్పటికీ ఏ సినీహీరో కు లేదనే విషయాన్ని స్వయంగా తన అన్న మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవే ఎన్నో సినీ వేదికలపై చెబుతుంటారు.పవన్ నటించిన తొలిప్రేమ, ఖుషీ, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది వంటి చిత్రాలు ఇప్పటికీ యువతరాన్ని ఉర్రూతలూగిస్తుంటాయి.ప్రాంతాలకు, భాషలకు అతీతంగా తమిళ సూపర్ స్టార్ విజయ్, బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ వంటి

పెద్ద సినీ స్టార్స్ కు పవన్ కళ్యాణే పవర్ ఫుల్ స్టార్.

పెద్దగా అసాధారణ సినీ నైపుణ్యాలు,కళలు లేని పవన్ కు ఎందుకింత క్రేజ్ అంటే...అతని నిజాయితీ,పేద ప్రజలపై ప్రేమ మరియు సేవాభావం.సామాన్య బడుగు, బలహీన ప్రజల జీవన బ్రతుకు చిత్రాలు మార్చాలని అతను పడే తాపత్రయం.తను సంపాదించే కోట్ల రూపాయల లగ్జరీ జీవితాన్ని వదులుకొని పేద ప్రజల న్యాయం కోసం మండుటెండలో నడిరోడ్డుపై నడుస్తుంటాడు లక్షలమంది సామాన్య జన సైన్యంతో...జనసేనతో..!!

సినీనటుడు గా నెంబర్ వన్ పొజిషన్ లో వున్నప్పుడే తన సౌకర్యవంతమైన జీవితం వదిలేసి రాజకీయంలోకి రావాలన్న తన అభిమానుల కోరిక మేరకు 25సంవత్సరాల విజన్ తో 2014 లో జనసేన పార్టీ ని స్థాపించారు.తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ కు స్పెషల్ స్టేటస్ కోసం ఎన్ డి ఎ కూటమికి మద్దతు ఇస్తూనే పోరాటం చేశారు.జనంలో వుంటూ జనసేనాని గా ఒంటరిగానే జనంకోసం,జనం తరపున నిలబడ్డాడు.లెఫ్ట్, రైట్ అనే సిద్ధాంతాల మధ్య నలిగిపోకుండా ఎలాంటి అధికారం ఆశించకుండా అందరివాడు గా వున్నాడు.అప్పుడే అందరు నిలకడ లేదంటూ, రాజకీయం రాదంటూ విమర్శలు గుప్పించారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎవ్వరితో పొత్తు పెట్టుకోకుండానే ఒంటరిగానే పోటీపడ్డాడు.

ఆ ఎన్నికల్లో అనుకోని పరిణామాల మధ్య జనసేన పార్టీ ఘోర అపజయం పొందింది.గాజువాక మరియు భీమవరం రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన పవన్ కూడా ఓటమిపాలయ్యాడు.జనసేన కేవలం ఒకే ఒక సీటు గెలిచింది.ఎంతో నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసిన కూడా ప్రజల మద్దతు తనకు లభించక పోవడం కొంత వరకు తనను బాధపెట్టిన నిరుత్సాహ పడకుండా మళ్ళీ సాధారణ ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశభక్తి తో ప్రజల మధ్యే వున్నాడు.తన పార్టీ క్యాడర్ ను పెంచుకున్నాడు.తన సినిమాల వల్ల వచ్చే తన సొంత డబ్బుతో రైతులకు ఆర్థిక సాయం చేశాడు.పార్టీ నడిపాడు.ముగ్గురు పెళ్ళాలంటూ, రెండు చోట్ల ఓడిపోయావంటూ తన రాజకీయ ప్రత్యర్థులు ఎన్నిసార్లు అవమానకరంగా మాట్లాడినా కొన్ని సార్లు బలమైన మౌనంతో... కొన్నిసార్లు పదునైనా మాటలతో పవన్ వాళ్ళకి జవాబిచ్చాడు.అందరం కలిసి ప్రజల బ్రతుకుల్ని మారుద్దామని, వ్యక్తిగత విమర్శలను మానుకోవాలని పిలుపునిచ్చాడు.

గాంధీజీ, వివేకానంద, అంబేద్కర్ ,చేగువేరా,భగత్ సింగ్ వంటి విభిన్న మహెూన్నత వ్యక్తిత్వం కలిగిన మహానుభావులని ఆదర్శంగా తీసుకుని అడుగెలిసిన పవన్ కు ఈ దశాబ్ద కాలంలో తనను అభిమానించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది సినీ, రాజకీయాలకతీతంగా.

లక్షల్లో యువత మనదేశానికి పవన్ లాంటి నేతలు అసెంబ్లీ, పార్లమెంట్ లో వుండాలని ఆశించారు.ఈ సారి 2024 సార్వత్రిక ఎన్నికల్లో పవన్ కొంచెం లౌక్యం తో ఆలోచించి తెలుగు దేశం మరియు భాజపా తో కలిసి వైసిపి పై రాజకీయ యుద్ధం ప్రకటించారు.పవన్ కళ్యాణ్ అను నేను..అనే ప్రమాణం పవన్ నోటినుండి ఎప్పుడోస్తుంది అని వేచివున్న లక్షల మంది ప్రజలు ఈసారి ఆ అవకాశాన్ని వదలకుండా పోటీచేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో మరియు 2 లోక్ సభ స్థానాల్లో వందశాతం విజయం అందించారు.ఇప్పడు ఇది దేశ రాజకీయాల్లో సంచలనమయ్యింది.పవన్ సృష్టించిన తుఫాన్ లో నవోదయం ఆంధ్రప్రదేశ్ లో వికసించింది.

ప్రజారాజ్యం పార్టీ తో ప్రజలకు సేవచేయాలనుకున్న తన అన్న చిరంజీవి కలను జనసేనతో పవన్ నిజం చేశాడు.సినిమాల్లోనూ,రాజకీయంలో ను అన్నను మించిన తమ్ముడంటూ ఎగతాళి చేసిన వారిముందే ఎదిగాడు.ఎవరెస్ట్ స్థాయి పొందాడు.తన అన్న పాదాలకు నమస్కరించి, వ్యక్తిత్వ వికాసపు శిఖరంగా అందరి మనస్సుల్లో నిలిచి తనఅన్నను గెలిపించి శ్రీరామునిగా నిలిపాడు.ద్వేషపు రాజకీయాలు కాకుండా అందరం కలిసి దేశంలో పేదరికం లేకుండా పాలన చేద్దామని అసెంబ్లీ లోకి అడుగు పెడుతున్నాడు.సాధారణ ప్రజల బ్రతుకుల మార్పు ఆశల బాధ్యతలు మోస్తూ పవన్ ఇంకా భవిష్యత్ లో ఆదర్శ నేతగా ఎదగాలి.

నవతరం నిజాయితీ తో కూడిన పవన్ లాంటి వాళ్ళను చూసి రాజకీయాల్లోకి రావాలన్న లోక్ సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ కోరికలు ఫలించాలి.నేను పిడికెడు మట్టే కావొచ్చు. కానీ పిడికిలి ఎత్తితే ఓ దేశ జెండా కు వున్న పొగరుందంటూ శేషేంద్ర శర్మ కవితతో,ఇల్లేమో దూరం..గతుకుల రొడ్డు... చిమ్మ చీకటి..అయినా గుండెల్లో ధైర్యం వుందంటూ తిలక్ కవితతో పవన్ ప్రస్థానం కొన్ని దశాబ్దాలు కొన్నితరాలను స్ఫూర్తితో నింపుతుంది.



# చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఎంపిటిసి ల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం

చిగురుమామిడి జూలై 03 (ప్రజామంటలు):
మండల పరిషత్ కార్యాలయంలో చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఎంపిటిసి ల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ శాఖ %ũ%రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జాతీయ చిహ్నం స్థూపాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు
కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి గీకురు రవీందర్, వైస్ ఎంపిపి భేతి రాజిరెడ్డి, ఎంపిటిసి లను మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో మహేశ్వర్, ఎంపిడివో మధుసూదన్, ఎమ్మార్వో నరేందర్, వివిధ విభాగాల అధికారులు మంత్రిని సైతం ఎంపీపీ ఎంపీటీసీలు జడ్పిటిసి అధికారులు సుందరగిరి దేవస్థానం చిత్రపటంతో పాటు శాలవాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... చిగురుమామిడి మండలంలో 5 సంవత్సరాలుగా ప్రభుత్వ సహకారం తో ప్రజా ప్రతినిధులు విలైన సేవ చేశారు. ఉగాది పచ్చడి లాగ కొంత తియ్యగా చేదుగా ఉండవచ్చు. ఈ 5 సంవత్సరాల కాలంలో మండలాన్ని అభివృద్ధి చేయడానికి అందరూ ఒక కుటుంబం లాగ పనిచేశారు. నేను ఈ ఆరు నెలల కాలంలో శాసన సభ్యులు గా మీకు ఎప్పుడు అందుబాటులో ఉన్న. నాకు హుస్నాబాద్ నియోజకవర్గంలో చిగురుమామిడి మండలం అత్యధిక మెజారిటీ ఇచ్చింది. చిగురుమామిడి మీద నాకు ప్రాధాన్యత ఉంది. సోనియా గాంధీ 50 శాతం మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇచ్చారు. ఆమె నిర్ణయం వల్లే ఈరోజు అధిక సంఖ్యలో మహిళలు పదవుల్లో ఉన్నారు.
అత్త ను, భర్త ను కోల్పోయి 20 ఏళ్ల పాటు పార్టీని నడిపించారు.
నేను ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి నాయకుడిగా కొట్లాడిన నేను విద్యకు ప్రాధాన్యత ఇస్తాను.
ప్రజాస్వామ్యం గొప్పది.. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోతూ ఉంటే మళ్ళీ అవకాశాలు వస్తూ ఉంటాయి. ఎన్నికల వరకే రాజకీయాలు. అభివృద్ధిలో అంత కలిసి పని చేయాలి.
నేను ఇక్కడి ఎమ్మెల్యే ను రాష్ట్ర మంత్రి గా ఉన్నాను..మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి. రాజకీయాలకు అతీతంగా మన సమస్యలు పరిష్కారం చేద్దాం. ఇది నియంతృత్వం కాదు. ప్రజా పాలన. మాది ప్రజా ప్రభుత్వం.

పార్లమెంట్ లో ఇద్దరి నేతల మధ్య చర్చ జరుగుతుంటే యుద్ధం లాగ జరుగుతుంది..మళ్ళీ సెంట్రల్ హాల్ లో కలిసి మాట్లాడుకుంటారు..అది ప్రజాస్వామ్యం. ఇక్కడ కూడా రాజకీయాలకు అతీతంగా పనిచేద్దాం. విద్యార్థి నాయకుడు నుండి వచ్చాను. రైతు బిడ్డను. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చా.
విద్య, వైద్యం, వ్యవసాయం పై దృష్టి సారించాం. మొన్న జాబ్ మేళ పెడితే 8 వేల మంది వచ్చారు.
ఇక్కడ కూడా జాబ్ మేళ పెడతాం. హుస్నాబాద్ అంటే మా ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అనే గౌరవం పెంచుతా అని చెప్పారు. తెలంగాణ కోసం కొట్లాడిన మీ బిడ్డగా పోరాడిన. గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి మీ ప్రాంతంలో సర్వే జరుగుతుంది. సహకరించండి. 100 శాతం ఈ మండలంలో వ్యవసాయానికి నీళ్ళు అందిస్తాం. రోడ్లు , నీళ్ళ ఇలా ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తా..
ఎంపిపి, ఎంపీటీసీ ,జడ్పీటిసి లకు అభినందనలు,శుభాకాంక్షలు. మీరు భవిష్యత్ లో మరిన్ని పదవులు పొందాలని కోరుకుంటున్నాను. అనంతరం వివిధ గ్రామాల్లో నుంచి వచ్చిన అభిమానులు ఐదు సంవత్సరములుగా గ్రామానికి సేవ చేసిన ఎంపీటీసీలను సన్మనిచరు అనంతరం ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి మండలంలో అధికారులతో పాటు జర్నలిస్టులను ఐదు సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందించినందుకు మెమొంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గీకురు రవీందర్, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, ఏలేటి రవీందర్ రెడ్డి, మెడబోయిన తిరుపతి, మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి చంద్రకళ రాంగోపాల్ రెడ్డి, అందే స్వప్న చిన్న స్వామి, పేశరు జమున, రాజేశం, కొత్తూరు సంధ్యా రమేష్, కో ఆప్షన్ మాగూబ్ పాష, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాసరెడ్డిని సత్కరించిన జర్నలిస్టులు





చిగురుమామిడి జూలై 03 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ విరమణ వేడుకలు సమావేశంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీయూడబ్ల్యూజే (ఐజేయు) చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ క్లబ్ కన్వీనర్ పత్తెం రమేష్, కో కన్వీనర్ గాదె రఘునాథ్ రెడ్డి, జిల్లా నాయకులు జేరుపోతుల వెంకటస్వామి, ఎం ప్రకాష్ అలాగే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జడ్పిటిసి గీకుర్ రవీందర్ ను శాలువా కప్పి మెమొంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టుల మిత్రులు జేరిపోతుల సదానందం, శేషం నరసింహచార్యులు, బొల్లుమల్ల రాజమౌళి, బొల్లి శ్రీనివాస్, ముడికే కనకయ్య, ఎనగందుల అశోక్, బుల్లి రంజిత్, సొన్నాయిల భరత్, భోజనపల్లి సాయి చరణ్, గడ్డం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

**టివియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్ రెడ్డి**




ఎల్కతుర్తి జులై 03 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం శివార్ లో ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల నడిపించి తల్లి తండ్రులను అధికారులను మోసం చేసిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా కర్రే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు, కనీస మౌలిక వసతులు లేకుండా పాఠశాల నడిపిస్తున్నారు అని అన్నారు. అందులో ఫైర్ సేఫ్టీ కూడా లేదు అని అన్నారు. ఫైర్ సేఫ్టీ పై కూడా అగ్ని మపాక శాఖ అధికారులకు పిర్యాదు చేస్తాం అని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో 8, 9, 10 తరగతులలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల అడ్మిషన్ ఫీ వెనుకకు (వాపసు) ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఫిల్టర్ బెడ్ ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాల జూలై 03 (ప్రజామంటలు): పట్టణానికి త్రాగునీరు అందించే ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటిని శుద్ధి చేసే ప్రక్రియను పర్యవేక్షించి వర్షాకాలంలో ఎలాంటి రోగాలు రాకుండా నీటిని శుభ్రపరచాలని ఎక్కడైనా లీకేజీలు ఉంటే పైపుల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి, ఫిల్టరైజేషన్ చేసిన నీటిని త్రాగిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. వెంట డిఈ యాదగిరి, ఏఈ అనిల్ వాటర్ సప్లై సిబ్బంది ఉన్నారు.





## చిగురుమామిడిలో మహాజనసభ విజయవంతం

**రైతుల సలహాలు సూచనలను జిల్లా స్థాయి అధికారులకు అందజేస్తాం**

**సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి**

చిగురుమామిడి జూలై 03 (ప్రజామంటలు):
మండల కేంద్రంలోని రైతువేదిక బుధవారం నిర్వహించిన (రైతు బంధు) రైతు భరోసా కార్యక్రమంలో రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. చిగురుమామిడి రైతులతో అత్యవసర మహాజన సభ అధికారుల ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. రైతుల వద్ద నుండి వారి యొక్క విలువైన సమాచారాన్ని సేకరించిన్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి, జిల్లా సహకార నోడల్ అధికారి నిర్మల, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రంజిత్ రెడ్డి, డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, చిట్టుమల్ల శ్రీనివాస్, కూతురు రవీందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, పోతరవేణి శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, మాచమళ్ళ లచ్చవ్వ, పేరాల లక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, సింగిల్ విండో సీఈవో కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్ కు వినతి పత్రం అందజేసిన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు




జగిత్యాల జూలై 03 (ప్రజామంటలు):
జాతీయ ఎస్సీ కమిషన్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, తెలంగాణ లోని పలు జిల్లాల పర్యటనలో బాగంగా ఈ రోజు జగిత్యాల జిల్లాకి విచ్చేసి, కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ కు తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా జర్నలిస్టుల తరపున జిల్లా ఉపాధ్యక్షుడు గొడిసెల రమేష్, ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్ లు, ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలు వివరిస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో ఎస్సీ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



## నేటి విద్యా సంస్థల బందును జయప్రదం చేయండి

**వామపక్ష అనుబంధ విద్యార్థుల సంఘాలు**

జగిత్యాల జూలై 03 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్యుఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జాతీయ కౌన్సిల్ పిలుపుమేరకు ఇటీవల కాలంలో నీట్ పరీక్షలలో జరిగిన అవకాతవకాల నిరసిస్తూ దేశవ్యాప్త కేజీ టు పీజీ ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బందుకు రేపు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ బందు జయప్రదం చేయాలని వివిధ ప్రభుత్వ కార్పోరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు మరియు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు విద్యార్థులకు మేధావులు బందులో పాల్గొని బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ ఎన్ఎస్యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ ఎన్ఎస్యు జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ చేటే ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వినర్ ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పోల్కం ఎన్ఎస్యుఐ కార్యదర్శి పవన్, కార్యదర్శి దండుగుల అరుణ్, ఏఐ ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ నితిన్, కొంద్ర ప్రణయ్, రోహిత్, నితీష్, మానస, అజయ్, మధు, సిధార్థ, వేణు, ఇంద్ర, సందీప్ విద్యార్థులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయంగా ఎదగాలి

**జమ్మికుంట ఎంపీపీ ని సన్మానించిన అంబాల ప్రభాకర్**



జమ్మికుంట జూలై 03 (ప్రజామంటలు): గత ఐదు సంవత్సరాలుగా జమ్మికుంట మండల ప్రజలకు విశేష సేవలను అందించిన ఎంపీటీసీల పదవి కాలం చివరి రోజు కావడంతో జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారికంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయగా నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మండల ఎంపీపీ దొడ్డి మమత దుర్గ ప్రసాద్ , మండల కో ఆప్షన్ యం.డి రఫీ, మడిపల్లి యం.పి.టీ సి సభ్యురాలు నేరెళ్ళ వసుందర లకు పూల మాల వేసి శాలువల తో ఘనంగా సన్మానించి వారి విశిష్ట సేవలను కొనియాడుతూ అభినందించారు.భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అంచలంచలుగా ఎదుగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కో ఆప్షన్ నెంబర్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా ఇటీవలే నియామకమైన సమ్మయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసిన మున్సిపల్ చైర్పర్సన్



అడువాల జ్యోతి లక్ష్మణ్. వీరితో మున్సిపల్ డిఈ యాదగిరి, ఏఈ శరణ్, అనిల్ ఉన్నారు.



జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన సమ్మయ్య

# క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి. రాం చందర్**

**ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలి**

జగిత్యాల జూలై 03 (ప్రజామంటలు):

జిల్లాలో ప్రభుత్వ అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలను అందించాలనీ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్ అన్నారు. బుధవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాంచందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో జిల్లా కలెక్టర్ వి, సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ , జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు , రిసర్చ్ అధికారి డి. వరప్రసాద్ లతో కలిసి జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు. జగిత్యాల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జగిత్యాల ,జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ, అభివృద్ధి, రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అంది స్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. రెవెన్యూ శాఖ, విద్యా శాఖ, పంచాయతీరాజ్ శాఖ పరిశ్రమలు, ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఈ డి- ఎస్.సి కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు.

ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని మన విధి నిర్వహణలో క్రమ శిక్షణ చాలా కీలకమని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి శాఖల వారీగా పథకాల అమలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అర్హులను మాత్రమే ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరేలా చూడాలని, ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాం చందర్ మాట్లాడుతూలిరాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఎస్సీలకు రావాల్సిన హక్కులు వారికి అందుతున్నాయా లేదా పరిశీలించి సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ ల్యాండ్స్ పట్టాలు అందించే అవకాశం పై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశామని, విదేశీ విద్య పథకం, గురుకుల పాఠశాలలో ఎస్సి విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాల, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పై రివ్యూ చేసామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో సకాలంలో పరిష్కరించాలని, వీటిపై పార్లమెంట్ 2018 లో 18ఏ






సెక్షన్ కింద ఎస్సీలు అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు. అన్యాయం జరిగిన నిమ్న వర్గాల ప్రజలకు అండగా ఎస్సీ కమిషన్ ఉంటుందని, దీనిని ప్రజలంతా గమనించాలని, ఈ జిల్లాలో అన్ని ప్రభుత్వ డిపార్ట్మెంట్, స్కీములో వారీగా 15 రోజుల్లో తుది రిపోర్టు రాబోతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్ సి కార్పొరేషన్ రాజు కుమార్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు మధు సూధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ తహసిల్దార్లు జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోమ్ గార్డ్ కుటుంబానికి పోలీస్ అదికారులు, సిబ్బంది చేయూత

**ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు 1,30,000 రూపాయలు అందజేత**

జగిత్యాల జూలై 03 (ప్రజామంటలు):




గత నెలలో పూడూరు వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హోమ్ గార్డ్ ఇమ్రానుద్దీన్ కు పోలీస్ అదికారులు, సిబ్బంది హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సేకరించిన 1,30,000 రూపాయలును జిల్లా అశోక్ కుమార్ ఐపిఎస్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ఇమ్రానుద్దీన్ కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తాం అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి విధులకు హాజరవుతూ నిత్యం ప్రయాణాలు చేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విదులు నిర్వర్తించే పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి

గుంతకల్ జూలై 03 (ప్రజామంటలు):




భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హిందువుల పట్ల హిందూ జాతిపట్ల చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ రాహుల్ గాంధీ హిందువులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి మరియు వారు లోకసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలి అని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము... లేనిపక్షంలో ప్రజలే నీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అని హెచ్చరిస్తున్నాము. అన్నారు .. ఈ విషయం గురించి అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి గుర్రం సూర్యనారాయణ గుంతకల్ పట్టణ అధ్యక్షుడు వద్ద రమేష్ యూపీఏ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ పట్ల అసహన భావోద్వేగాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ అధ్యక్షుడు వద్దే రమేష్ అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వనగుంది విజయలక్ష్మి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రం సూర్యనారాయణ వీహెచ్పీ సేవా ప్రముఖ బండి మురళి బజరంగ్దళ్ రాష్ట్ర నాయకులు కసాపురం రవి రంగస్వామి విశ్వహిందూ పరిషత్ నాయకులు నారాయణ రెడ్డి బిజెపి కార్యకర్త సిరాజుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రామచందర్ జగిత్యాల జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# పద్మారావునగర్ పార్కు ప్రెసిడెంట్ గా ఎం.బాల్ రెడ్డి

సికింద్రాబాద్ జూలై 03 (ప్రజామంటలు):





సికింద్రాబాద్ పద్మారావునగర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ కు జరిగిన మూడు ఏండ్ల కాలపరిమితి కలిగిన కమిటీ ఎన్నికల్లో నూతన ప్రెసిడెంట్ గా మామిడి బాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా ఎండీ. లాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చక్రధర్ యాదవ్, కాపర్తి శ్రీనివాస్, విజయ్ కుమార్, జోషీలా ఎమ్మా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ గా కుషాల్ లు ఎన్నికయ్యారు. పార్కులో వాకర్స్ కు మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని నూతన ప్రెసిడెంట్ మామిడి బాల్ రెడ్డి పేర్కొన్నారు.

# న్యూ అశోక్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రెసిడెంట్ గా మల్లేశ్

సికింద్రాబాద్ జూలై 03 (ప్రజామంటలు):



సికింద్రాబాద్ పార్శీగుట్ట న్యూఅశోక్ నగర్ అర్బన్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ నూతన కమిటీకి ఎన్నికలు జరిగాయి. నూతన ప్రెసిడెంట్ గా మల్లేశ్, జనరల్ సెక్రటరీగా బి. వేణుగోపాల్ గౌడ్ లు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆలూరి అశోక్, జాయింట్ సెక్రటరీ కొంపల్లి సత్యనారాయణ రాజు,చెన్న శ్రీనివాస్, పేదూరి రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా డప్పు మల్లికార్జున్ లతోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

**బల్దియా ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల జూలై 03 (ప్రజామంటలు):



సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ బల్దియా కార్యాలయం ఒక వేదిక కాబట్టి జగిత్యాల పట్టణం లోని 48 వార్డుల్లో నెలకొన్న ఏవైనా సమస్యలుంటే ప్రజాదర్బార్లో పట్టణ ప్రజలు ఫిర్యాదులు చేసి పరిష్కరించుకోవాలని సమస్య ను పరిష్కరించడానికి దోహపడుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం బల్దియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వివిధ వార్డుల్లో నుంచి వచ్చిన ఫిర్యాదులను బుధవారం 7, 8 వార్డుల్లో బల్దియా చైర్ పర్సన్ పర్యటించి ప్రజల సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఖాళీ స్థలంలో నిలువ ఉన్న డ్రైనేజీ , వర్షం నీరు ఎక్కడికి అక్కడ నిలువ ఉండటంతో వార్డులో పర్యటించి ఆయిల్ బాల్స్ వేశారు. నిలువ ఉన్న ఖాళీ స్థలంలో చెత్త చెదారం, నీటి నిలువ స్థల యజమానులే చూసుకోవాలనీ సూచించారు. ప్రజలు ప్రతి మంగళ వారం నేరుగా బల్దియా కార్యాలయం కు వచ్చి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ తిరుమలయ్య, బల్దియా అధికారులు ఉన్నారు.

## బ్రాహ్మణవాడిలో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి పర్యటన



సికింద్రాబాద్ జూలై 03 (ప్రజామంటలు): బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడి ప్రాంతంలో బుధవారం మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి పర్యటించారు. ఇటీవల పూర్తి చేసిన డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనుల్లో భాగంగా తవ్వి పడేసిన వ్యర్థాలతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మర్రి శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన జీహెచ్ఎమ్ సీ అధికారులకు ఫోన్ చేశారు. దాంతో వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తామని హామినిచ్చారు. రెండు రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులను కూడ ప్రారంభిస్తామని అధికారులు మర్రి తో చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ నాయకులు మర్రి పురూరవరెడ్డి, జలమండలి జీఎమ్ వినోద్, ప్రకాశ్ నగర్ సెక్షన్ మేనేజర్ వెంకటరెడ్డి, డీఈ సంతోష్, బీజేపీ నాయకులు నెమలి ఆనంద్, మహేశ్, అంజిబాబు, యాదగిరి, శ్రీనివాస్, రాంచందర్, మంగమ్మ, సత్తమ్మ, సురేందర్రెడ్డి, గుంటి సత్యనారాయణ, విజయ్, వికాస్, కిట్టు, పార్శి పరమేశ్ పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి.. గీకురు రవీందర్, జడ్పీ ఫ్లోర్ లీడర్

చిగురుమామిడి జూలై 03 (ప్రజామంటలు):

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జిల్లా పరిషత్ సమావేశములో మాట్లాడిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో మాట్లాడుతూ.... కౌశిక్ రెడ్డి చట్ట సభల మీద, పార్లమెంటరీ విధానం మీద అవగాహన లేక చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ లో పరుష పద జాలముతో దూశించడమే గాక, నీ అంతు చూస్తానని, ఎన్నటికున్న చంపుతానని బెదిరించిన దానిపై కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ ను కలిసి ఫిర్యాదు చేస్తూ చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బలహీన వర్గాలు, బీసీ లంటే చులకన భావమన్నారు. బీసీ నాయకుల పట్ల పరుష పదజాలంతో దుషించడం యావత్తు బీసీ సమాజాన్ని కించపరడ మన్నారు. నియోజకవర్గ ప్రజలను గెలిపించకుంటే కుటుంబ సభ్యులం సామూహికంగా మందు తాగి చస్తామని బ్లాక్ మెయిల్ చేసి గెలిచావని ఏద్దేవా చేశారు. ఉద్యోగాల పేరిట లక్షల రూపాయలు వసూల్ చేసి ఎంతో మందిని మోసం చేశావన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే వుంటూ బి ఆర్ ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నోనివి కాదా, ఉద్యమ కారులను రాళ్ళతో కొట్టిన ఉద్యమ ద్రోహివి అన్నారు. 48 గంటల్లో బేషరుతుగా క్షమాపణ చెప్పకుంటే తగిన కార్యాచరణతో గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ పత్రికా సమావేశములో డిసిసి యూత్ ప్రెసిడెంట్ పడాలా రాహుల్, ఎండీ శు కురోద్దీన్ కోప్షన్ మెంబర్, నాగుల కనుకయ్య గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మాచర్ల అంజయ్య, మాదుగుల ప్రవీణ్, వేల్పుల అనూష, ఆకుల ఉదయ్, ఎండీ అజీమ్, గునుకుల రాజేశ్వర్ రెడ్డి, తోట సతీష్, చెల్పూరి విష్ణుమా చారీ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ప్రభుత్వ భూమి పట్టాలు ఇవ్వాలి

**తహసిల్దార్ కు వినతి పత్రం**






వేలేర్ జూలై 03 (ప్రజామంటలు):

వేలేరు మండలం లో కన్నారం గ్రామం పంచాయతీ పరిధిలోని సీలింగ్ పట్టాలి వాళ్ళని గత కొన్ని సంవత్సరాలుగా అట్టి భూమిని భూస్వాములు రియల్ ఎస్టేట్ వాళ్లు అక్రమించుకుంటున్న క్రమంలో సంఘం ఆధ్వర్యంలో కాపాడి దానిని గ్రామానికి సంబంధించిన దళితులు ఎస్సీ ఎస్టీ బీసీలు అందరూ సంఘమా ఆధ్వర్యంలో ఐక్యంగా చెట్టు తుప్పలు కొట్టి సాగు అనుకూలంగా మార్చుకొని గత నాలుగు సంవత్సరాల నుండి దునుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారు. అప్పటినుండి అధికారుల చుట్టూ ప్రజా ప్రతినిధి చుట్టూ తిరుగుతూ భూమికి పట్టా కావాలని పంట రుణాలు ఇవ్వాలని రైతుబంధు విద్యుత్ సౌకర్యం బోర్ల సౌకర్యం కల్పించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. అయినా ఎవరు పట్టించుకోలేదు. ఇప్పటికైనా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కన్నారం ప్రజలకు పట్టాలు ఇవ్వాలని స్థానిక తాసిల్దార్, భీమవరం కు ఇవ్వడం జరిగింది. ఇందులో కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మార్క వెంకటయ్య ఓపిడిఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ రవీందర్ వీలేరు మండల అధ్యక్షులు కామ్రేడ్ కాశ బోయిన ఎల్లయ్య కన్నారం గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామీణ పేద సంఘం కామ్రేడ్ కోళ్ల సాగర్ గ్రామీణ పిల్ల సంఘం గ్రామ కమిటీ కోశాధికారి కామ్రేడ్ సుంకరరాజు గ్రామ కమిటీ సభ్యులు కామ్రేడ్ శాంత అక్క కామ్రేడ్ సరిత తదితరులు పాల్గొని ర్యాలీలో పాల్గొని మెమొరాండం ఇచ్చి విజయవంతం చేయడం జరిగింది.

## వేములకుర్తి లో తాతమ్మల మొక్కులు

గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పుజలు

ఇబ్రహీంపట్నం జూలై 03 (ప్రజామంటలు):



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో బుధవారం తాతమ్మల వారికి 16 కుల సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో మొక్కులు చెల్లించారు.

ఈసందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు తాతఅమ్మ లకు పుజా సామగ్రి, చీర సారెలను డప్పుచప్పుల మధ్య పోతరాజుల విన్యాసాలతో వెళ్ళి మొక్కులు చెల్లించి వర్షాలు సంవృదిగా కురవలని,పాడిపంటలు సంవృద్ధిగా పండాలని తాతఅమ్మని వేడుకున్నారు. ఈకార్యక్రమంలోగ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు గోడిసెల భుమేష్ గౌడ్, కోశాధికారి పుప్పాల నరేంధర్, రెటర్ రాపర్తి దేవేంధర్ కమిటీ సభ్యులు గా అంకతి రాజన్న, ఎస్కిల శ్రీనివాస్, నూనే సంతోష్, రాధారపు లింగం, గుడ్ల రాజేంధర్, పల్లి పెద్దులు, మెగిలి స్వామి దాస్, తరి రాజ్ కుమార్, పట్నం లక్ష్మణ్, అక్కపెళ్ళి గోపాల్, గాందారి శ్రీకాంత్, అల్లకుంట లస్మయ్య, పోతరాజులు ముఖేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ విధులకు ఆటంకం

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



కరీంనగర్,జూలై3 (ప్రజా మంటలు): హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ ఒకటో ఠాణాలో కేసు నమోదైంది. మంగళవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదుతో కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టం కింద కేసు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత సెక్షన్ 122, 126(2) కింద పోలీసులు కేసు ఫైల్ చేశారు. జడ్పీ సమావేశం నుంచి తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా వెళ్తున్నారంటూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం అడ్డుకున్నారు. ఆమె వెళ్లే మార్గంలో నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జడ్పీ ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఇతర అధికారులు హాజర య్యారు. జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలతోపాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల హుజూరాబాద్ నియోజకవర్గంలో మండల విద్యాధికారులతో ఎమ్మెల్యే హోదాలో తాను విద్యాశాఖ ప్రగతిపై సమీక్ష నిర్వహించానని.. అందులో పాల్గొన్న ఎంఈవోలకు జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు మెమోలు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయం లో ఎమ్మెల్యేతోపాటు భారాస జడ్పీటీసీలంతా డీఈవోను సస్పెండ్ చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీనిపై కలెక్టర్ సమాధానం చెప్పాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సభలో ఆందోళన పెరుగుతుండడంతో కలెక్టర్ పమేలా సత్పతి తన కుర్చీలో నుం చి లేచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే ఆమె ఎదుట నేలపై బైఠాయించారు. కొద్దిసేపు పోలీసులకు ఆయనకు మధ్య వాగ్వాదం జరిగింది. కలెక్టర్ వెళ్లిన తర్వాత సభలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ జడ్పీటీసీ సభ్యులు పరస్పర విమర్శలు చేసుకున్నారు.

# కౌశిక్ రెడ్డిపై కేసు దుర్మార్గం

## అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కేసు

## మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్, (ప్రజా మంటలు): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయడాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుపట్టారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడరన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలనంటే ప్రశ్నించే ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టటమేనా..? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలను జడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావటమే కౌశిక్ రెడ్డి చేసిన నేరమా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలతోపాటు తరగతి గదులలో పారిశుద్ధ్య నిర్వహణ, వసతుల కల్పనపైన మండల విద్యాధికారితో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించటం తప్పా అని ప్రశ్నించారు. ఈ సమావేశానికి ఎందుకు హాజరయ్యా రంటూ మండల విద్యాధికారులకు డీఈవో అక్రమంగా నోటీసులు ఇవ్వటమేమిటని అన్నారు. ప్రభుత్వాధికారి అయిన డీఈవో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలాగ వ్యవహరిస్తున్నారనే అంశాన్ని జడ్పీ సమావేశంలో కౌశిక్ లేవనెత్తారని కేటీఆర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా తనకున్న అధికారాల మేరకు సమావేశం నిర్వహించటానికి కూడా హక్కు లేదా..? అని ప్రశ్నించారు. దళిత బంధు చెక్కుల పంపిణీతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, మహిళల కోసం అదనంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టును నియమించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ అడిగారని, ఇది కూడా నేరమేనా..? అని కేటీఆర్ నిలదీశారు. జడ్పీ సమావేశంలో కలెక్టర్ పట్టించుకోక పోవటంతో నిరసన తెలిపే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక ప్రజా ప్రతినిధికే నిరసన తెలిపే హక్కు లేదా అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేసిన అంశాలపై దృష్టి పెట్టాల్సింది పోయి ప్రతిపక్షాల నోరు మూయించాలనే కుట్రతో అక్రమ కేసులకు తెరతీస్తున్నారన్నారని విమర్శించారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే ఈ కేసు పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించటం దుర్మార్గ పూరిత చర్య అని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే కేసును ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కౌశిక్ రెడ్డి నియోజకవర్గం లోనే ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వ పెద్దల అవినీతి బాగోతం, అక్రమాలను బయటికి తెస్తున్నారని, అందుకే కేసుల ద్వారా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రశ్నించే మీడియా, ప్రజాప్రతినిధులపై కేసులు పెడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటే ఇదేనా..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా సరే బీఆర్ఎస్ ప్రజా గొంతుకగా ఉంటుందని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. ఇప్పటికైనా ప్రతీకార చర్యలు మాని ప్రజలకు మేలుచేసే పనులు చేయాలని సూచించారు.

# చర్లపల్లి నుంచి 213 మంది ఖైదీల విడుదల

## సత్ప్రవర్తన కారణంగా విడుదల చేస్తూ ప్రకటన

## బంధువుల రాకతో సందడిగా జైలు ప్రాంగణం

హైదరాబాద్, (ప్రజా మంటలు): చర్లపల్లి జైలు నుంచి మొత్తం 213 మంది ఖైదీలు విడుదలయ్యారు. ఖైదీల కోసం వచ్చిన కుటుంబసభ్యులతో జైలు ఆవరణలో కోలాహలం నెలకొంది. జైల్లో సత్ప్రవర్తన కనబర్చిన ఖైదీలను విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న ఖైదీలను చర్లపల్లికి తీసుకొచ్చి విడుదలచేశారు. ఖైదీల విడుదలకు సంబంధించి హోంశాఖ కార్యదర్శి ఇటీవల జీవో నెంబర్ 37 జారీ చేశారు. విడుదలైన ఖైదీల్లో జీవిత ఖైదీలతోపాటు ఇతర శిక్షలు పడిన ఖైదీలు కూడా ఉన్నారు. చాలారోజుల తర్వాత ఖైదీలు బయటికి రావడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. జైళ్ల శాఖ అత్యున్నత స్థాయి కమిటీ మొత్తం 231 మంది ఖైదీల విడుదలకు సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీంతో 213 మంది ఖైదీల విడుదలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదముద్ర వేశారు. 213 మంది ఖైదీలను విడుదల చేస్తున్నట్లు జైళ్ల శాఖ డీజీ కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. వివిధ జిల్లాల నుంచి ఖైదీలను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తీసుకువచ్చి, అక్కడ వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వృత్తినైపుణ్య శిక్షణ కూడా ఇచ్చారు. అధికారిక పక్రియ అంతా పూర్తిచేసి ఇవాళ విడుదల చేశారు. అయితే ఖైదీలను షరతులతో విడుదల చేశారు. ఈ షరతుల ప్రకారం.. ప్రతి ఖైదీ బయటకు వెళ్ళిన తర్వాత శాంతియుతంగా సత్ప్రవర్తన కలిగి ఉంటానని, లేదంటే తిరిగి శిక్ష అనుభవిస్తానని రూ.50 వేలకు వ్యక్తిగత పూచికత్తుతో బాండ్ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో విధించిన శిక్షాకాలం పూర్తయ్యే వరకు వారి గ్రామ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో ప్రతి మూడు నెలలకు ఒకసారి హాజరు కావాల్సి ఉంటుంది. మళ్ళీ ఏదైనా నేరం చేస్తే రద్దు చేసిన శిక్షను తిరిగి అమలు చేస్తారు. జిల్లా అధికారి సదరు ఖైదీని గమనిస్తూ ఉండడంతోపాటు, ఆ ఖైదీని విడుదల చేసిన జైలుకు ఆరు నెలలకు ఒకసారి రిపోర్టును కూడా సమర్పించాలి.

# సిరిసిల్లలో పల్లె యాదగిరి ఆత్మహత్య

## నేత కార్మికుడిది ప్రభుత్వ హత్య అన్న కెటిఆర్



హైదరాబాద్, (ప్రజా మంటలు): కాంగ్రెస్ సర్కారు పరిపాలనా వైఫల్యం వల్లనే సిరిసిల్లలో మరో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక ఉరి వేసుకుని పల్లె యాదగిరి అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు అందించిన చేయూతను అర్ధాంతరంగా నిలిపివేయడంతోనే ఈ రంగంలో మరణమృదంగం మోగుతోందని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకునేం దుకు ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో పదేళ్ల తరువాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని, మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందని కొద్ది రోజుల క్రితం కేటీఆర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో అందిన ప్రతి కార్యక్రమాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి. కేవలం గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టవద్దు. గతంలో నేతన్నలకు తమ పార్టీ, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఈ ఏడాది జూన్ 24వ తేదీన సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

# మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

## వనమహోత్సవంలో మంత్రులు కొండా సురేఖ,పొంగులేటి



ఖమ్మం,జూలై3 (ప్రజా మంటలు): కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని అటవీపర్యావరణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి వన మహోత్సవ కార్యక్రమంలో కొండా సురేఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ.. గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవుల నుండి కోతులు ఊర్లలోకి రాకుండా ఫారెస్ట్ అధికారులు చూసుకోవాలన్నారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు. సత్తుపల్లి అదర్శవంతగా ఉండాలన్నారు. కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యాన్ని చెరుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో వృక్షాలను పెంచి,కాలుష్య నివారణ చెపడతాని కొరుకుంటున్నామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అనేక స్వచ్ఛంద పనుల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు భాగం అవుతున్నారని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.

# రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదు

## మండల పరిషత్ వీడ్కోలులో మంత్రి పొన్నం



సిద్దిపేట,జూలై3 (ప్రజా మంటలు): రాజకీయాల్లో ప్రజా జీవితంలో ఏది శాశ్వతం కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిషత్ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్. 5 సంవత్సరాలు ఎంపిటిసి గా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చారని చెప్పారు. మళ్లీ అందరూ ప్రజా ప్రతినిధులుగా రావాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశం మొత్తం స్థానిక సంస్థలకు సంబంధించిన హక్కులు, బాధ్యతలు హరింపబడ్డాయని తెలిపారు. పనుల కోసమో, నిధుల కోసమే గవర్నర్ ని కూడా కలిసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎందుకు ఇలా జరిగిందనే మననం చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో మనం పని చేసిన దానికి అది నిదర్శనంగా ఉంటుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే మీకు గౌరవం దక్కేలా తన పని తీరు ఉంటుందని తెలిపారు. ఎండాకాలంలో ఎక్కడ నీటి సమస్య ఉండొద్దని మూడున్నర కోట్లు శాంక్షన్ అయ్యేలా చేశానని చెప్పారు. 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎంపీపీ, ఎంపీటీసీలకు అభినందనలని వారు మళ్ళీ రాజకీయంగా మరింతగా ఎదగాలని కోరుకుంటున్నానని చెప్పారు మంత్రి పొన్నం.

# భద్రాచలంలో విషాద ఘటన

## తలలో పెన్ను గుచ్చుకుని చిన్నారి మృతి



భద్రాద్రి కొత్తగూడెం,జూలై3 (ప్రజా మంటలు): మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. అప్పటి వరకు తమముందు ఎంతో ఆనందంగా ఉన్న వారు హఠాత్తుగా మరణిస్తుంటారు. అలాంటి ఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. ఎంతో శ్రద్ధగా చదువుకుంటున్న ఓ చిన్నారి.. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. భద్రాచలం సుభాష్‌నగరంలో విషాదం చోటు చేసుకుంది. ఐదేళ్ల చిన్నారి ప్రాణం తీసింది పెన్ను. చిన్నారి రియాన్షిక తలలో పెన్ను గుచ్చుకోవడంతో దుర్మరణం చెందింది. మంచంపై కూర్చొని రాసుకుంటున్న సమయంలో పాప ప్రమాదవశాత్తు కిందపడింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న ఓ పెన్ను చిన్నారి కణితి వద్ద తలలో దిగింది. దీన్ని గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే పాపను భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. అయితే రియాన్షిక పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు ఖమ్మంకు తరలించారు. అయితే చికిత్స జరుగుతుండగా చిన్నారి కన్నుమూసింది. పాప రియాన్షిక అకాల మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కళ్ల ముందు ఆడుతూ తిరిగిన తమ చిన్నారి ఇక లేదని తెలిసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

# ఎఇఇ సివిల్ ఉద్యోగుల జాబితా విడుదల చేయండి

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డికి కెటిఆర్ ఫోన్



హైదరాబాద్, (ప్రజా మంటలు): టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేశారు. ఏఈఈ సివిల్ ఉద్యోగుల నియామకాలకు సంబంధించి ఎంపిక జాబితాను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో ఏఈఈ (సివిల్) రాసిన అభ్యర్థులు కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నోటిఫై చేసిన 1180 పోస్టులకు పరీక్షలు జరి గాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పరీక్షకు సంబంధించిన ఎంపిక జాబితాను పెండింగ్‌లో పెట్టింది. ఇదే విషయాన్ని అభ్యర్థులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందిం చిన కేటీఆర్.. విషయానికి సంబంధించి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డితో మాట్లాడారు. సెలక్షన్ జాబితాను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ కోరారు. ఈ విషయమై కేటీఆర్ ఒక పత్రికా ప్రకటన కూడా విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్వ హించిన ఏఈఈ (సివిల్) పరీక్షకు సంబం ధించి 1180 పోస్టులకు ఎంపిక జాబితాను ప్రకటించటంలో కాంగ్రెస్ సర్కా ర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దని ఆ ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తుది జాబితాను విడుదల చేయటం లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు తీవ్ర గందరగోళంలో ఉన్నా రని, ప్రభుత్వం వెంటనే జాబితా ప్రకటించాలని కేటీఆర్ కోరారు.

# తోటి ఉద్యోగిపై మృగాళ్ల దాడి

## రియల్ ఎస్టేట్ సైట్ వద్దకు తీసుకెళ్లి అత్యాచారయత్నం

## తప్పించుకున్న యువతి ఫిర్యాదుతో కేసు నమోదు



హైదరాబాద్,జూలై3 (ప్రజా మంటలు): మహిళల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా.. పోలీసు లు కఠిన చర్యలు చేపట్టినా.. దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నారు. తాజాగా మియాపూర్‌లో దారుణం జరిగింది. ఓ యువతిపై రియల్ ఎస్టేట్ సేల్స్ కంపెనీకి చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఉద్యోగం కోసం కడప నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఆమె ఉప్పల్‌లో నివాసం ఉంటూ.. మియాపూర్‌లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా పనిచేస్తోంది. అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్దన్‌లు యువతికి సైట్ చూపిస్తామంటూ కారులో తీసుకెళ్లారు. సైట్‌కు వెళ్లిన తర్వాత అక్కడ సంగారెడ్డి, జనార్దన్.. యువతిపై అత్యాచారానికి యత్నించారు. వారి బారి నుంచి తప్పించుకున్న యువతి, ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.... అక్కడి నుండి మియాపూర్‌కు కేసు బదిలీ చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# భారత క్రికెట్‌లో ఇక కొత్త రక్తం

## మరింత బలోపేతానికి ఇదే సమయం

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం పటిష్టంగా ఉంది. మహిళా జట్టు సహితం పటిష్టంగా ఉండడం విశేషం. యువ క్రికెటర్ల రాకతో ఇప్పుడు బలమైన జట్టుగా ప్రపంచంలో నిలిచింది.
ఇటీవలి టీ ట్వంటీ వరల్డ్ కప్ గెలవడంతో ఇది నిరూపితం అయ్యింది. ఇప్పుడు దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, కోహ్లీలు తప్పుకోనుండడంతో కొత్తవారికి మంచి అవకాశం వచ్చే ఛాన్ వచ్చింది. ధోనీ కూడా ఇప్పటికే తప్పుకున్నారు. ఈ ముగ్గురు దిగ్గజాల స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్త కుర్రాల్లు పోరాటపటిమను కనబర్చాలి. గతేడాది ప్రపంచ కప్ అందినట్టే అంది అందకుండా పోయింది. ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో చిత్తుకాక తప్పలేదు. అద్భుతమైన ఆటతీరు, ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం చేజారిపోకూడదన్న కసి, తీవ్రమైన ఒత్తిళ్లలోసైతం చక్కటి మనోనిబ్బరాన్ని ప్రదర్శించగల ఆటగాళ్ల పరిణతి భారత్‌ను రెండోసారి పొట్టి క్రికెట్‌లో జగజ్జేతగా నిలిపాయి. టి-20 ప్రపంచకప్‌లో భారత్ చిరస్మరణీయమైన విజయం సాధించింది. ఏడు నెలల క్రితం వన్డే ప్రపంచకప్‌లో వరుస విజయాలతో ఫైనల్‌కు చేరుకుని, కంగారూల చేతిలో పరాజయం పాలైన బాధ నుంచి కోలుకుని, ఈ టోర్నీలో టీమిండియా అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించింది. భారత జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్‌కోహ్లీ, రవీంద్ర జడేజా టి-20 నుంచి నిష్క్రమణకు ఇదే మంచి తరుణంగా భావించి రిటైర్మెంట్ ప్రకటించారు. సాధారణ, అద్భుత విజయాలెన్నో సాధించినా? విశ్వవిజేతగా నిలవడం ఎప్పుడూ ప్రత్యేకమే. 1983లో కపిల్‌దేవ్ నేతృత్వంలో వన్డే ప్రపంచకప్, మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వంలో 2007లో టి-20లలో, 2011లో వన్డేల్లోనూ ప్రపంచ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది. 2013లో ఇంగ్లండ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీతో ఆ కొరత కూడా తీరింది. 37 ఏళ్ల వయసులో అత్యధిక వయసున్న కెప్టెన్‌గా టి-20 ట్రోఫీని సాధించిన రోహిత్ శర్మ భారత్‌కు ప్రపంచ కప్ అందించిన మేటి కెప్టెన్లు కపిల్, ధోనీ సరసన చేరాడు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ మంచి ఫామ్‌లో ఉన్నా .. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భంగపాటుకు గురైంది. కెప్టెన్‌గానే కాకుండా, ఆటగాడిగానూ రోహిత్ శర్మ జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరించాడు. అద్భుత ఆటగాడు విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో వరుస మ్యాచ్‌ల్లో విఫలమైనా, కీలకమైన మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటతీరు కనబరిచాడు. 76 పరుగులు చేసి భారత్ విజయానికి గట్టి పునాది వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుని తన 14 ఏళ్ల టి-20 కెరీర్‌కు తుది వీడ్కోలు పలికాడు. ఘోర రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన రిషబ్ పంత్ మునుపటి స్థాయిలో బ్యాటింగ్‌లో, కీపింగ్‌లో తన సత్తా చాటాడు. జస్ప్రీత్ బూమ్రా ఫైనల్లోనూ ప్రత్యర్థులను తన బంతులతో బెంబేలెత్తించాడు. బౌండరీ దాటుతున్న బంతిని చేజిక్కించుకుని ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేసిన సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ క్యాచ్ ఆటను మలుపు తిప్పింది. అద్భుత ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల వెలితిని యువ ఆటగాళ్లు భర్తీ చేసి మరిన్ని విజయాలను చేకూర్చడానికి ఇదే మంచి అవకాశం. ఈ ఇద్దరు తప్పుకోవడంతో కొత్త రక్తం ఎక్కించడానికి అవకాశం వచ్చింది. ఇదో సవాల్‌గా భారత్ క్రికెట్ మరింత బలంగా తయారు కావాల్సి ఉంది.




# దేశంలో బిజెపికి తిరుగులేదు

## మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు

హైదరాబాద్,జూలై 3 (ప్రజా మంటలు):



ఏ రాష్ట్రంలో అయినా, ఏ పార్టీలో అయినా కుటుంబ పాలన అంతమవుతుందని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు తెలిపారు. వచ్చే 30 నుంచి 40 ఏళ్ల పాటు బీజేపీనే దేశంలో అధికారంలో ఉంటుందని, ప్రతిపక్షాన్ని ఇప్పటికే ప్రజలు మూలన కూర్చోబెట్టారని విమర్శించారు. కుటుంబ పాలన, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ప్రజల్లో చర్చ జరుగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కుటుంబ రాజకీయాలు, జాతి, కులమత ప్రాంత వాదాలను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. పనితీరు ఆధారిత పాలన, అభివృద్ధితో కూడిన పాలనపైనే బీజేపీ రాజకీయం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రధాన మంత్రి మోదీ ఫోబియా పట్టుకుందని విమర్శించారు. పార్టీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని కాంగ్రెస్ సభ్యులు పోరాడాలని అన్నారు. సబ్ కే సాత్ సబ్ కా వికాస్ అన్నదే తమ పార్టీ నినాదం అందుకు అనుగుణంగానే నిర్ణయాలుంటాయన్నారు. కుటుంబ పాలన, అవినీతి సర్కార్ ను ప్రజలు క్షమించరని నేతలు అన్నారు. రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరటంలేదన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికీ అధికారం తమదేననే భ్రమలో ఉంటున్న కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు కానరావడం లేదని విమర్శలు చేశారు. ప్రపంచం మొత్తం మోడీని గొప్పనేతగా కీర్తిస్తుంటే.. బిఆర్ఎస్ నేతలు చిల్లర కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు అమ్ముకున్న కేసీఆరే ప్రజలకు అసలైన జవాబుదారీ అని మండిపడ్డారు. దీనిపై ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకునే సమయం వచ్చిందని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవని విమర్శించారు.

# ఉప్పాడ తీరం కోతలపై అధ్యయనం

- నిపుణుల సలహా మేరకు చర్యలు
- ఉప్పాడ తీరాన్ని పరిశీలించిన పవన్ కళ్యాణ్
- కారణాలను అధికారులతో చర్చించిన డిప్యూటి సిఎం
- ఉప్పాడకు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు ఘనంగా స్వాగతం

కాకినాడ,జూలై3 (ప్రజా మంటలు):
ఉప్పాడ తీరం భారీగా కోతకు గురవుతోంది. గత ఏడాదిన్నర కాలంగా ఏకంగా ఎకరం మేర భూభాగం సముద్రంలో కలిసిపోయింది. తీరం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ కోతను ఆపేందుకు చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ ఇప్పటికే చెప్పారు. చెన్నై నుంచి వచ్చే నిపుణుల బృందం ఉప్పాడ తీరాన్ని పరిశీలించి దాన్ని రక్షణకు అవసరమైన చర్యలు సూచిస్తుందని, తదనుగుణంగా తీర సంరక్షణ చేపడతామని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడో రోజు కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. వాకతిప్ప ఫిషింగ్ హార్బర్, సూరప్ప తాగునీటి చెరువుతో పాటు ఉప్పాడలో కోతకు గురైన తీరప్రాంతాన్ని పవన్ బుధవారం పరిశీలించారు. తీర ప్రాంతం కోతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో ఆయన చర్చించారు. అంతకు ముందు స్థానిక నేతలు, జనసేన కార్యకర్తలు డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం పలికారు. పలువురు ఆయన వాహనంపై పూలు చల్లి అభిమానం చాటారు. ఉప్పాడ తీరంలో ఏడాదిన్నర కాలంగా ఎకరం భూభాగం సముద్రపు కోతలో కలిసిపోయిందని. ఇలా ధ్వంసం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కేరళలో అధ్యయనం చేసిన తర్వాత కోనసీమలో కొబ్బరి ఉత్పత్తులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సాయంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సైన్సు అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే నన్నయ్య యూనివర్సిటీలో ఉన్న రీసెర్చ్ స్కాలర్లను తీసుకెళ్లి ఉప్పాడ తీర సంరక్షణకు



తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తామని చెప్పారు. కేంద్రం ఇస్తున్న జలజీవన్ మిషన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరందిస్తామని చెప్పారు. జనావాసాల్లో ఉన్న తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి తూర్పు గోదా వరి జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్ల ఇసుక వ్యాపారం జరిగిందని ఐదేళ్లలో రూ.5 వేల కోట్ల రాబడి వచ్చినా జగన్ ప్రభుత్వం మాత్రం పంచాయతీల నిధులకు గండి కొట్టిందన్నారు. గనుల సీనరేజీ నిధులు సైతం ఇవ్వ కుండా దారి మళ్లించారని వీటన్నింటిపై అధికారులను నివేదిక కోరినట్టు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చెప్పారు. తమ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వుకుని పంచాయతీలకు చిల్లిగవ్వ కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పరిస్థితిని మార్చి ఉమ్మడి జిల్లాలో అన్ని పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కలిగేలా చేస్తామన్నారు. కాకినాడకు అతి సమీపంలో ఉన్న కోరంగి మడ అడవులను గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో ధ్వంసం చేసిందని, వేల టన్నుల కంకరతో మడ భూములను చదునుచేసిందని, దీనివల్ల మడ అడవుల్లో ఉండే జీవరాశులు మనుగడ కోల్పోయే ప్రమాదం వాటిల్లిందన్నారు. తిరిగి మడ అడవుల అభివృద్ధికి చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. కోరంగిలో ఎకో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న హోప్ ఐలాండ్‌ను సంరక్షిస్తామని, అక్కడున్న జీవులను కాపాడేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. పవన్ కల్యాణ్ మూడవ రోజు పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం జరిగింది. ఉప్పాడలో కోతకు గురవుతున్న సముద్ర తీరాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న కాన్వాయ్ ఒకచోట అకస్మాత్తుగా ఆగింది. అనూహ్యంగా పవన్ కల్యాణ్ కూడా కిందకు దిగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆసక్తికరమైన ఈ ఘటనకు ఒక చిన్నోడు కారణమయ్యాడు. అటుగా పవన్ కల్యాణ్ కాన్వాయ్ వెళ్తుండగా.. తన ఇంటి ముందు నిలుచొని ఆ బాలుడు ఉత్సాహంతో జనసేన జెండాను ఊపుతూ కనిపించాడు. బుడ్డోడిని గమనించిన డిప్యూటీ సీఎం వెంటనే కాన్వాయ్‌ని ఆపించారు. కారు దిగి బాలుడిని ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని కాసేపు ముచ్చటించారు. స్థానికులు ఈ దృశ్యాన్ని తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు. దీంతో స్థానికులు అందరూ ఆశ్చర్యపోయారు. పవన్ చాలా సింప్లీసిటీని ప్రదర్శించారని, చాలా ఆశ్చర్యంగా ఆనందంగా ఉందని చెబుతున్నారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఉప్పాడ వెళ్లే దారిలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.

# ఎమ్మెల్యే పాడిపై కేసు దుర్మార్గం

## హరీస్ రావు విమర్శలు

హైదరాబాద్,జూలై 3 (ప్రజా మంటలు):
హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ప్రజల సమస్యలను జడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావడమే కౌశిక్ రెడ్డి చేసిన తప్పా.. అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించి మూయించడమేనా ప్రజా పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని పరిస్థితి. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదు. ప్రతీకార చర్యలను, అక్రమ కేసులను చట్టపరంగా ఎదుర్కొంటాం. ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్ సహా అధికారుల విధులకు ఆటంకం కలిగించిన అభియోగాలపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 221, 126(2) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. జిల్లా పరిషత్ అధికారుల ఫిర్యాదుతో చర్యలు తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ప్రజా సేవతోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు

## జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్

## పల్లెల అభివృద్ధిలో ఎంపిటిసిల పాత్ర కీలకం

జగిత్యాల జులై 03 (ప్రజామంటలు):
జగిత్యాల రూరల్ మండల పరిషత్ సభ్యుల వీడ్కోలు సన్మాన మహోత్సవంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ప్రజా ప్రతినిదులు నిత్యం ప్రజల మధ్యన ఉంటూ, వారి సమస్యలు మన సమస్యలుగా భావించి పరిష్కరించినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగళారపు మహేష్,వైస్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, పాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, ఎంపీటీసీలు, ఎంపిడిఓ రమాదేవి, ఎంపీవో రవిబాబు మరియు రూరల్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.





# రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారు

- పగాప్రతీకారాలతో విపక్షాలపై కేసులు
- మళ్లీ కెసిఆర్ వస్తేనే ప్రజలకు విముక్తి
- దుబ్బాకలో స్థానిక ప్రతినిధుల సన్మానంలో హరీష్ రావు

మెదక్, జూలై3 (ప్రజా మంటలు):



రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగమీద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్‌కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుబంధుకు దిక్కు లేదు.. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు. మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రో÷-లడెక్కారు. ఎవర్నీ ఉద్ధరించారు మీరు. పరిపాలనను గాలికి వదిలేశారు.. కేవలం ప్రతీకారం, పగ మీద దృష్టి పెట్టారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజలు ఊరుకోరు.. ఎన్నికలు రాక తప్పదు.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుంటారు. అందరూ ధైర్యంగా ఉండండి. తప్పకుండా అందరికీ భవిష్యత్ ఉంటది. కార్యకర్తలు అధైర్యపడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా వస్తది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# నూతన విద్యార్థులకు అవగాహన సదస్సు



ఎల్కతుర్తి జూలై 03 (ప్రజామంటలు):
మండలంలోని కార్మిల్ కాన్వెంట్ హై స్కూల్ లో నూతన విద్యార్థుల అవగాహన నిర్వహణ లో పాఠశాల నందు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాగత సత్కారాలను పాఠశాల యజమాన్యం సహకారంతో ఘనంగా నిర్వహించుకున్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లిస్సెల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com